ప్రజాశక్తి
శనివారం 19 ఆగస్టు 2023 8 పేజీలు





గుంటూరు పల్నాడు

పత్తి సాగుపైనే దృష్టి

- తగ్గనున్న అపరాల సేద్యం
- పల్నాడు జిల్లాలో వెంటాడుతున్న వర్షాభావం
- గుంటూరు జిల్లాలో లక్ష ఎకరాల్లో వరి



ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో ఖరీఫ్ సాగు మందగమనం కొనసాగుతోంది. ఈ ఏడాది అపరాల సాగు గణనీయంగా తగ్గనుంది. పల్నాడు జిల్లాలో 52 వేల ఎకరాల్లో అపరాలు సాగవుతాయని అంచనా వేయగా ఈ ఏడాది ఇప్పటి వరకు 3800 ఎకరాల్లోనే కంది, మినుము, పెసర, ఇతర పంటలను సాగుచేశారు. 50 వేల ఎకరాల్లో కంది సాగు జరుగుతుందని అంచనా వేయగా ఇప్పటి వరకు కేవలం 3500 ఎకరాల్లోనే కంది పంట వేశారు. పెసర 750 ఎకరాలకు గాను 120 ఎకరాలు, మినుము 3060 ఎకరాలకు గాను 118 ఎకరాలు సాగు అయింది. గుంటూరు జిల్లాలో మొత్తం 6500 ఎకరాలలో అపరాలు సాగు చేస్తారని అధికారులు అంచనా వేయగా ఇప్పటి వరకు 620 ఎకరాల్లోనే సాగు చేశారు. కంది 250 ఎకరాలకుగాను 100 ఎకరాలు, పెసర 320 ఎకరాలకు గాను కేవలం 20 ఎకరాలు, మినుము 6 వేల ఎకరాలకు గాను 500 ఎకరాల్లో సాగు చేశారు.

పల్నాడు జిల్లాలో పత్తి, గుంటూరు జిల్లాలో వరిసాగుపై రైతులు ఎక్కువగా దృష్టి సారించారు. గుంటూరు జిల్లాలో 3.25 లక్షల ఎకరాల్లో పంటలు సాగు చేస్తారని అంచనా వేయగా ఇప్పటి వరకు 1.50 లక్షల ఎకరాల్లో పత్తి, వరి, మొక్కజొన్న, పసుపు తదితర పంటలుసాగు చేశారు. పల్నాడు జిల్లాలో మొత్తం 5.12 లక్షల ఎకరాల్లో ఖరీఫ్ పంటలు సాగవుతాయని అంచనా వేయగా ఇప్పటి వరకు కేవలం 3.10 లక్షల ఎకరాలలో పత్తి, ఇతర పంటలు సాగయ్యాయి. జిల్లాలో 1.40 లక్షల ఎకరాల్లో మిర్చిసాగు జరగాల్సి ఉండగా ఇప్పటివరకు కేవలం 10 వేల ఎకరాల్లోనేసాగు చేశారు. పల్నాడులో వరి నారుమళ్లుకూడా ఇంకా ప్రారంభం కాలేదు. గుంటూరు జిల్లాలో 1.66 లక్షల ఎకరాలకు గాను లక్ష ఎకరాల్లోవరి సాగు

▶ 2లో



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై

30 నుండి 4వ తేదీ వరకు ఆందోళనలు

ప్రజాశక్తి - పెదనందిపాడు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 30 నుండి సెప్టెంబరు 4 వరకు ఆందోళన చేయనున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు తెలిపారు. స్థానిక తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో సిపిఎం విస్తృత సమావేశం సీనియర్ నాయకులు జె.రామారావు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. రామారావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక నిత్యావసర వస్తువుల ధరలు, పెట్రో, గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. మరోవైపు ప్రజలకు సరైన ఉపాధి లేక జీవితాలు దుర్భరంగా మారుతున్నాయన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు పట్టుగొమ్మలైన ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు కట్టబెడుతున్నారని, ఈ విధానాలను తిప్పికొట్టేందుకు ప్రజలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా నాయకులు కె.నాగేశ్వరరావు మాట్లాడుతూ మణిపూర్‌లో గత 4 నెలలుగా మారణహోమం జరుగుతున్నా కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందన్నారు. కామన్ సివిల్ కోడ్ పేరుతో ప్రజల మధ్య ఐక్యతకు చిచ్చు పెడుతున్నారని, ఈ విధానాలను ప్రతిఘటించాలని అన్నారు. సిపిఎం మండల కార్యదర్శి డి.రమేష్‌బాబు మాట్లాడుతూ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం తీరని అన్యాయం చేసినా

▶ 2లో

రాజధాని ప్రాంతం రాయపూడిలోని వైఎస్ఆర్ విద్యుత్ భవన్ వద్ద ఆందోళన చేస్తున్న కార్మికులు, ఉద్యోగులు



తిరోగమన పిఆర్సీ ఒప్పందాన్ని రద్దు చేయాలి

ప్రజాశక్తి - తుళ్లూరు

విద్యుత్ ఉద్యోగులకు, కార్మికులకు నష్టం చేయాలనే లక్ష్యంగా పిఆర్‌సి ఒప్పందం ఉందని, ఈ తిరోగమన పిఆర్‌సిని వెంటనే రద్దు చేయాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు, ఎపి విద్యుత్ ట్రేడ్ యూనియన్ స్ట్రగుల్ కమిటీ నాయకులు బి.లక్ష్మణరావు అన్నారు. శుక్రవారం అమరావతి రాజధాని రాయపూడిలోని వైఎస్ఆర్ విద్యుత్ భవన్ వద్ద స్ట్రగుల్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. లక్ష్మణరావు మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా

▶ 2లో

వార్త మెయిన్‌లో

నియంత, పెత్తందారుపై పోరాడుతున్నాను

మళ్లీ మంగళగిరి నుండే పోటీ : లోకేష్



మంగళగిరి కోర్టులో నారా లోకేష్

సమావేశంలో మాట్లాడుతున్న జెసి రాజకుమారి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ శివరామకృష్ణ



ఆర్‌బికెల ద్వారా జింకు సల్ఫేట్ సరఫరా

వ్యవసాయ సలహా మండలి సమావేశంలో సభ్యులు

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లా వ్యవసాయ సలహామండలి సలహా సమావేశం శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించారు. జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, జెడ్పీ చైర్‌పర్సన్ హెనీక్రిస్టినా, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ శివరామకృష్ణ, జిల్లా వ్యవసాయాధికారి ఎన్.వెంకటేశ్వర్లు, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు. జిల్లాలో గుర్తించిన 34,644 మంది కౌలు రైతులకు పంటరుణ అర్హత కార్డులు ఇప్పటి వరకూ మంజూరు చేసినట్లు జిల్లా వ్యవసాయాధికారి తెలియజేస్తూ 2389 మంది కౌలు రైతులకు రూ.15.35 కోట్ల పంట రుణాలు

▶ 2లో

స్పందనకు హాజరుకాని అధికారులకు షోకాజులు

గుంటూరు జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి



అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్, జెసి తదితరులు

ప్రజాశక్తి-గుంటూరు

ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రతినెలా మూడవ శుక్రవారం నిర్వహిస్తున్న ప్రత్యేక స్పందన కార్యక్రమానికి గైర్హాజరైన అధికారులకు షోకాజు నోటీసులు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటశివరామిరెడ్డి, డిఆర్ఒ

▶ 2లో

ఆభరణాల చోరీ కేసుల్లో ఐదుగురు అరెస్టు

రూ.68 లక్షల బంగారం స్వాధీనం

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

బంగారు గొలుసు చోరీ కేసుల్లో ఐదుగుర్ని అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.68 లక్షల ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పి ఆరీఫ్ హాఫీజ్ తెలిపారు. ఈ మేరకు వివరాలను జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం వెల్లడించారు. మంగళగిరి పట్టణం, రూరల్, తాడేపల్లి, పెదకాకాని, లాలాపేట, పాత గుంటూరు పోలీసుస్టేషన్ల పరిధిలో జరిగిన చోరీల్లో

▶ 2లో



స్వాధీనం చేసుకున్న ఆభరణాలను పరిశీలిస్తున్న ఎస్పీ

విద్యార్థిని అదృశ్యం కేసు సుఖాంతం

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా : పట్టణంలోని శ్రీచైతన్య కాలేజీలో చదువుతున్న గుంటూరు జిల్లా ఫిరంగిపురం మండలం నుదురుపాడుకు చెందిన విద్యార్థిని బుధవారం అదృశ్యమైన కేసు చిక్కుముడి వీడింది. ఎస్పీ ఆదేశాలతో రంగంలోకి దిగిన ఒన్‌టౌన్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. విద్యార్థిని తల్లిదండ్రుల ఫోన్‌ను పరిశీలించి అందులోని నంబర్ల ఆధారంగా విద్యార్థిని విజయవాడలోని ఆమె అమ్మమ్మ ఇంట్లో ఉన్నట్లు గుర్తించారు. విజయవాడ నుండి ఆమెను తెచ్చి తల్లిదండ్రులకు అప్పగించారు.

త్రీఫేస్ విద్యుత్ సరఫరా పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా : రొంపిచర్ల మండలం విప్పర్ల రెడ్డిపాలెంలో 24 గంటల త్రీఫేస్ విద్యుత్ సరఫరా పనులకు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 24 గంటల త్రీఫేస్ పథకం ద్వారా వి.రెడ్డిపాలెం, విప్పర్ల, మర్రిచెట్టుపాలెం గ్రామాల్లో రూ.80 లక్షలతో 2.2 కిలో మీటర్లు, 13 ట్రాన్స్ఫర్లు, 500 కొత్త విద్యుత్ స్తంభాల పనులు చేయిస్తామన్నారు. అనంతరం గ్రామంలో శివాలయం, సిసి రోడ్లు, డ్రెయినేజీ నిర్మాణాలను పరిశీలించారు. ఎడ్వర్ట్‌పేట వద్ద గుంటూరు బ్రాంచ్ కెనాల్ (జిబిసి) నుంచి విప్పర్లరెడ్డిపాలేనికి తాగునీటి సరఫరా కోసం రూ.19 లక్షల ఎంపీ నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. తహశీల్దార్ అంకమ్మరావు, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

22న కాపునేస్తం నాలుగో విడత

ప్రజాశక్తి-గుంటూరు : కాపు, బలిజ, తెలగ, ఒంటరి మహిళలకు వైఎస్సార్ కాపు నేస్తం నాలుగో విడత నిధులు ఈనెల 22న సిఎం జగన్మోహన్‌రెడ్డి తూర్పుగోదావరి జిల్లా నిడదవోలులో ప్రారంభిస్తారని బిసి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటి వరకూ మూడు విడతలలో 43,642 మందికి రూ.65.46 కోట్లు విడుదలయ్యాయని, ప్రస్తుతం నాలుగో విడతలో 17,347 మందికి రూ.26.02 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు.



ఉర్దూ స్కూల్లో డిఐ ఖాసిం తనిఖీ

ప్రజాశక్తి-గుంటూరు: మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పొత్తూరు వారితోటలో మున్సిపల్ కార్పొరేషన్ ఉర్దూ ప్రాధమికోన్నత పాఠశాలను ఉర్దూ పాఠశాలల ఉపతనిఖీ అధికారి ఎండి.ఖాసిం శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజనంలో ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా ఆహార పదార్థాల నాణ్యతలో ఎటువంటి రాజీ పడవద్దని, మధ్యాహ్న భోజన రిజిస్టర్లు పక్కాగా ఉండాలని సూచించారు.

విద్యుత్ తీగలు తగిలి మూడు గేదెలు మృతి

ప్రజాశక్తి - తుళ్లూరు : విద్యుత్ తీగలు తగిలి మూడు గేదెలు మృత్యువాత పడ్డాయి. రాయపూడికి చెందిన సరిగల జయరాంకు చెందిన రెండు గేదెలు, సరిగల సురేష్‌కు చెందిన ఒక గేదె మేత కోసం మూడు రోజుల క్రితం పొలాల్లోకి వెళ్లాయి. ఎంతకీ గేదెలు తిరిగి రాకపోవడంతో జయరాం, సురేష్ వెతుకుతుండగా శుక్రవారం రాయపూడి లోని ఎమ్మెల్యే , ఎమ్మెల్సీ భవన సముదాయాలకు సమీపంలో మూడు గేదెలు చనిపోయి ఉండడంతో ఆవేదనకు గురయ్యారు. గేదెల కింద తెగిన విద్యుత్ తీగలు ఉన్నాయని, వాటి వల్లనే గేదెలు చనిపోయాయని వాపోయారు. మూడు గేదెల విలువ రూ.2.20 లక్షలు ఉంటుందని వారు చెప్పారు. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లనే గేదెలు చనిపోయాయని అన్నారు. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

బుర్రిపాలెం, హాఫ్‌పేటలో భారీ బందోబస్తు



ప్రజాశక్తి - తెనాలి

పంచాయతీ ఉప ఎన్నిక సందర్భంగా మండలంలోని బుర్రిపాలెం, హాఫ్‌పేటలో పోలీసులు పటిష్టమైన బందోబస్తు నిర్వహిస్తున్నారు. బుర్రిపాలెం సర్పంచ్, హాఫ్‌పేట 3వ వార్డుకు శనివారం ఉప ఎన్నిక జరుగనుంది. ఈ సందర్భంగా రూరల్ సిఐ శ్రీనివాస్‌రెడ్డి, వన్‌టౌన్ ఎస్ఐ కె.చంద్రశేఖర్, త్రీటౌన్ సిఐ రమేష్‌బాబు, ఎస్ఐ సిహెచ్ వెంకటేశ్వర్లుతో పాటు పోలీసు బృందం బందోబస్తు నిర్వహిస్తోంది. గ్రామంలో అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంతంగా పోలింగ్ జరిగేందుకు ప్రజలంతా సహకరించాలని వారు కోరారు.

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

మండలంలోని గొట్టిపాడులో 2వ వార్డు ఉప ఎన్నికకు శనివారం పోలింగ్ జరగనుండి. ఈ వార్డులో టిడిపికి చెందిన గుంటుపల్లి ఈశ్వర ప్రసాద్, రెబల్ అభ్యర్థిగా వైస్ సర్పంచ్ భర్త నిమ్మగడ్డ శ్రీకాంత్, బిజెపికి చెందిన గుంటుపల్లి సాంబశివరావు పోటీలో ఉన్నారు. వైసిపి నుండి ఎవర్నీ పోటీ పెట్టలేదు. పోలింగ్ ఏర్పాట్లును డీఎస్పీ బాషా శుక్రవారం పరిశీలించారు. వివాదాలకు తావివ్వొద్దని, ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. పోలింగ్ నేపథ్యంలో 144 సెక్షన్, సెక్షన్ 30 అమలులో ఉంటాయన్నారు. ఎన్నికల బందోబస్తుకు ఇద్దరు సిఐలు, నలుగురు ఎస్ఐలు 20 మంది సిబ్బందిని నియమించామని చెప్పారు.



జిల్లాలో యువగళం ముగింపు సందర్భంగా నేడు భారీ బైక్‌ర్యాలీ

ప్రజాశక్తి-తెనాలి

టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ప్రారంభించిన యువగళం పాదయాత్ర జిల్లాలో శనివారం ముగుస్తున్న సందర్భంగా మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ సారథ్యంలో తెనాలి నుంచి భారీ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ పట్టణ అధ్యక్షులు టి.హరిప్రసాద్ చెప్పారు. ఈ మేరకు టిడిపి కార్యాలయంలో శుక్రవారం విలేకర్లతో మాట్లాడారు. మొత్తం 16 రోజులపాటు జిల్లాలో లోకేష్ పాదయాత్ర కొనసాగిందని, శనివారం యాత్ర ఉండవల్లి నుంచి కృష్ణా బ్యారేజి మీదుగా కృష్ణా జిల్లాలోకి ప్రవేశిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా తెనాలి చినరావూరు పార్కు నుంచి మధ్యాహ్నం ఒంటి గంటకు ప్రారంభమయ్యే బైక్ ర్యాలీలో టిడిపి శ్రేణులు పెద్దఎత్తున పాల్గొనాలని కోరారు. సమావేశంలో వి.సాంబిరెడ్డి, కె.ఏడుకొండలు, బి.చినకోటిరెడ్డి, బి.వెంకటపూర్ణచంద్, ఎం.హరిప్రసాద్, ఎ.పిన్నారావు పాల్గొన్నారు.

30 నుండి 4వ తేదీ వరకు ఆందోళనలు

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలోని అధికార ప్రతిపక్ష పార్టీలు ప్రశ్నించడం లేదన్నారు. ఈ నేపథ్యంలో సిపిఎం నిర్వహించే పోరాటాల్లోకి ప్రజలంతా కలిసి రావాలన్నారు. 30, 31 తేదీల్లో జిల్లా వ్యాప్తంగా కరపత్రాలు పంపిణీ, వచ్చేనెల 1, 2 తేదీల్లో ప్రజాసమస్యలపై సచివాలయాల వద్ద ధర్నాలు, 3న నిరుద్యోగ సమస్యపై రౌండ్ టేబుల్ సమావేశాలు, 4న తహశీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నాలు చేయాలని సమావేశంలో తీర్మానించారు. సమావేశంలో నాయకులు కె.శ్రీనివాసరావు, కె.వెంకటశివరావు, సిహెచ్.యానాదులు, భువనేశ్వరి, కె.బాబు, డి.శ్రీనివాసరావు, ఎం.రమణ పాల్గొన్నారు.

పత్తి సాగుపైనే దృష్టి

(మొదటి పేజీ తరువాయి)

జరిగింది. పత్తి 76 వేల ఎకరాలకు గాను 42వేల ఎకరాలు, మిర్చి 40 వేల ఎకరాలకుగాను 4 వేల ఎకరాల్లో సాగు చేశారు.

పల్నాడు జిల్లాలో ఆశించిన స్థాయిలో వర్షపాతం నమోదు కాలేదు. పల్నాడు జిల్లాలో జూన్‌లో 80.9 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా 81.3 మిల్లీమీటర్లు నమోదైంది. జులైలో 131 మిల్లీ మీటర్లకు గాను 106.9 మిల్లీ మీటర్లే నమోదైంది. ఆగస్టులో 139.8 మిల్లీ మీటర్లు నమోదు కావాల్సి ఉండగా ఇప్పటి వరకు 36.2 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. గుంటూరు జిల్లాలో జిల్లాలో జూన్‌లో 97.1 మిల్లీమీటర్లకు గాను 105.8మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. జులైలో 164.9 మిల్లీ మీటర్లకు గాను 255.2 మిల్లీ మీటర్లు నమోదు కాగా ఆగస్టులో 164.7 మిల్లీ మీటర్లకు గాను ఇప్పటివరకు 76.1 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. రెండ్రోజులుగా గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని వివిధ ప్రాంతాల్లో ఒక మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. పల్నాడు జిల్లాలో 12 మండలాల్లో ఇప్పటికీ సాధారణం కన్నా తక్కువ వర్షపాతం నమోదు కావడంవల్ల మండలాల్లో పంటల సాగు ఇంకా ప్రారంభం కాలేదు.

ఆర్‌బికెల ద్వారా జింకు సల్ఫేట్ సరఫరా

(మొదటి పేజీ తరువాయి)

మంజూరు చేసినట్లు చెప్పారు. ఆర్‌బికె కేంద్రాల ద్వారా జింకు సల్ఫేట్ 21 శాతం సరఫరా చేయాలని జిల్లా చైర్మన్ కోరారు. సదరు జింకు సల్ఫేట్ 21 శాతం సరఫరాకు టెండర్లు పిలిచినట్లు ఏపీ సీడ్స్ జిల్లా మేనేజర్ తెలిపారు. జిల్లాలో సాగు చేసిన అరటి పంటను పంటల బీమా కవరేజికి ప్రతిపాదించాలని వ్యవసాయ సలహా మండలి సభ్యులు ప్రతిపాదించారు. గ్రామాల్లోని డొంకరోడ్ల నిర్మాణం, మరమ్మతుకు ఏపీ మార్కెటింగ్ శాఖ ప్రభుత్వానికి అభ్యర్థన పంపించాలని జేసీ ఆదేశించారు. పంట కాల్వలు, డ్రెయినేజీ కాల్వలలోని పూడికతీత పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ-క్రాప్ నమోదు చేసేటప్పుడు గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులు తప్పనిసరిగా కచ్చితమైన పంట రకాన్ని నమోదు చేయాలని, తద్వారా పంట కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు. ఇప్పటి వరకూ 4760 ఎకరాలలో ఈ-క్రాప్ నమోదు చేసినట్లు జిల్లా వ్యవసాయాధికారి చెప్పారు.

ఆభరణాల చోరీ కేసుల్లో ఐదుగురు అరెస్టు

(మొదటి పేజీ తరువాయి)

మంగళగిరికి చెందిన మచ్చ వెంకటేష్, పటాన్ సలీంబాష, తోట సాయి, చేకూరి మల్లేశ్వరరావు, కంతేరుకు చెందిన పలగాని మోహనకృష్ణను మంగళగిరిలోని డాన్‌బాస్కో స్కూల్ జంక్షన్ వద్ద అరెస్టు చేసినట్టు తెలిపారు. మొత్తం 39 కేసుల్లో 1243 గ్రాముల బంగారాన్ని, రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. గతేడాది మే 28న ఇద్దరు వ్యక్తులు మంగళగిరి నుండి విజయవాడ వైపు ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తుండగా డిలైట్ ధాబా దాటిన తరువాత వెనుక కూర్చున్న మహిళ మెడలో రెండు పేటల బంగారపు గొలుసును నిందితులు లాగారని, ఈ క్రమంలో మహిళ బండి నుండి కిందపడి తీవ్రగాయాలు పాలయ్యారని, అనంతరం ఆస్పత్రిలో చికిత్స చేస్తుండగా మృతి చెందారని ఎస్పీ వివరించారు. కార్యక్రమంలో ఎఎస్‌పి శ్రీనివాసరావు, మంగళగిరి డిఎస్‌పి జె.రాంబాబు పాల్గొన్నారు.

తిరోగమన పిఆర్సీ ఒప్పందాన్ని రద్దు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

విద్యుత్ ఉద్యోగులు, కార్మికులకు నష్టం చేకూర్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం,విద్యుత్ యాజమాన్యం, పవర్ జేఏసీ కుదుర్చుకున్న ఒప్పందం ఇంజినీర్లు, విద్యుత్ ఉద్యోగులు, ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ కార్మికులు, పీస్‌రేట్ కార్మికులకు నష్టదాయకంగా ఉందని వివరించారు. జెఎల్‌ఎం గ్రేడ్ 2లకు వేతన ఒప్పందం వర్తించదని, తక్షణమే వేతన ఒప్పందాన్ని రద్దు చేయాలని కోరారు. 2014లో ఒకే వేతనం పొందిన తెలంగాణ, ఆంధ్ర విద్యుత్ ఉద్యోగులకు ఆ తర్వాత జరిగిన రెండు పిఆర్‌సిల్లో రాష్ట్రంలోని విద్యుత్ ఉద్యోగులకు, కార్మికులకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. తెలంగాణ కంటే 30 శాతం తక్కువ వేతనాలతో ఇక్కడ ఉద్యోగులు పని చేస్తున్నారన్నారు. జెఎల్‌ఎం గ్రేడ్-2లకు అసలు ఈ వేతన ఒప్పందం వర్తించదని, తీవ్రంగా నష్టపోతున్నారని చెప్పారు. కాంట్రాక్టు కార్మిక సంఘాలతో సంబంధం లేకుండా ఏ విధంగా ఒప్పందం కుదుర్చుకుంటారని ప్రశ్నించారు. 2022 పిఆర్‌సి అమలు చేయాలంటే 2018 పిఆర్‌సికి రెండు శాతం కలిపి అమలు జరుపుతామనే ఒప్పందం ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికులను నిట్టనిలువునా ముంచటమేనన్నారు. అర్హతకు అనుగుణంగా క్రమబద్ధీకరణ చేస్తామని ప్రతిపక్ష నేతగా హామీ ఇచ్చిన జగన్ మోహన్‌రెడ్డి దాన్ని విస్మరించారని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను సంస్థలో విలీనం చేసుకొని రూ.43 వేల జీతం ఇస్తుంటే ఇక్కడ మాత్రం ఇప్పుడు పెంచిన వేతనాలతో రూ.27 వేలే ఇస్తున్నారని తెలిపారు. కాంట్రాక్ట్ కార్మికులలో కొత్తగా చేరిన వారికి ఈ రాష్ట్రంలో కేవలం రూ 13 వేలే ఇస్తున్నారని, చాలీచాలని జీతాలతో కుటుంబాలు ఏ విధంగా గడపాలని ప్రశ్నించారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, డైరెక్ట్ పేమెంట్ ఇవ్వటం ద్వారా సంస్థకూ ఇబ్బంది లేకుండా, నిధులు వృథా కాకుండా ఉంటాయని అన్నారు. వేతన ఒప్పందం రద్దు చేసే వరకు,ఉద్యోగులకు, కార్మికులకు న్యాయం జరిగే వరకూ ఆందోళనలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. సిఐటియు రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం.భాగ్యరాజు మాట్లాడుతూ మిగతా ప్రభుత్వ శాఖల్లో పర్మినెంట్ చేస్తూ విద్యుత్ శాఖలో మాత్రం ఎందుకు చేయటం లేదని ప్రశ్నించారు. విద్యుత్ ఉద్యోగులు, కార్మికులు ఎండనకా వాననకా ప్రజలకు విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతరం పని చేస్తుంటే వారిపై చిన్నచూపు సరికాదన్నారు. కార్యక్రమంలో విద్యుత్ ట్రేడ్ యూనియన్స్ స్ట్రగుల్ కమిటీ నాయకులు జి.పవన్, టి.వర్మ, వెంకటస్వామి, సురేష్, రాజేష్ పాల్గొన్నారు.

స్పందనకు హాజరుకాని అధికారులకు షోకాజులు

(మొదటి పేజీ తరువాయి)

కె.చంద్రశేఖరరావుతో కలిసి ప్రభుత్వ, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల నుండి 29 ఫిర్యాదులను కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి స్వీకరించారు. అంతకు ముందు స్పందన కార్యక్రమానికి గైర్హాజరైన అధికారుల వివరాలను అడిగి అసహనాన్ని వ్యక్తం చేశారు. స్పందనకు గైర్హాజరైన అధికారులకు వెంటనే షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. ప్రతి సోమవారం జరిగే స్పందనకు, మూడవ శుక్రవారం జరిగే ప్రభుత్వ ఉద్యోగుల స్పందన కార్యక్రమానికి జిల్లా అధికారులంతా తప్పని సరిగా హాజరు కావాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ నుండి ముందస్తు అనుమతి తీసుకోకుండా స్పందనకు గైర్హాజరైన అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం గత మాసంలో అందిన ఫిర్యాధుల పరిష్కారంపై కలెక్టర్ సమీక్షించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. వారి పరిధిలో పరిష్కరించగలిగే అంశాలను వెంటనే పరిష్కరించాలన్నారు. జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై తీసుకున్న చర్యలపై సమీక్షిస్తూ.. అధికారులు పరిష్కరించిన అంశాలకు సంబంధించి ఫిర్యాదుదారునికి జారీ చేసిన ఉత్తర్వులు/లేఖలను ఆన్‌లైన్‌లో తప్పక ఉండాలన్నారు. కార్యక్రమంలో సిపిఒ శేషశ్రీ, డిఆర్‌డిఎ, డ్వామా, హౌసింగ్ పీడీలు హరిహరనాథ్, యుగంధర్‌కుమార్, వేణుగోపాల్, డిసిహెచ్ఎస్ డాక్టర్ హనుమంతరావు, ఆరోగ్యశ్రీ జిల్లా కో-ఆర్డినేటర్ జయరామకష్ణ, సాంఘీక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ మధుసూదనరావు, పశుసంవర్ధక శాఖ జెడి వెంకటేశ్వర్లు, డిపిఒ కేశవరెడ్డి, డిఎంహెచ్ఒ శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.



రవిబాబును సన్మానం


ప్రజాశక్తి-తాడేపల్లి: గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేయబోతున్న కుంబా రవిబాబును స్థానిక వైసిపి నేతలు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. వైసిపి రాష్ట్ర కార్యాలయం వద్ద శుక్రవారం రవిబాబును కలిసిన వారిలో నాయకులు ఎం.వెంకటేశ్వంరావు, ఎం.వెంకటరామిరెడ్డి, ఎం.ప్రకాష్, దాసు, జి.అశోక్ ఉన్నారు.

మాకు రక్షణ కల్పించండి

- **పొన్నూరు పోలీస్ స్టేషన్‌లో భవన యజమానుల ఫిర్యాదు**

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా పొన్నూరులో ఇళ్ల నిర్మాణాలను కూల్చివేస్తున్న విషయం తెలిసిందే. తమ ఇళ్ళ ముఖ భాగాలను తొలగించడంతో ఇళ్లల్లోకి దొంగలు చొరబడి చోరీలకు పాల్పడుతున్నారని అర్బన్ పోలీసులకు భవన యజమానులు శుక్రవారం ఫిర్యాదు చేశారు. గత వారం రోజులుగా రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా ఇళ్ల తొలగింపు కార్యక్రమం జరుగుతున్న విషయం విదితమే. ఓ పక్క రోడ్డు విస్తరణ పనుల్లో సర్వం కోల్పోయి ఉన్న సామాన్లు సర్దుకునే పనుల్లో ఇళ్ళ యజమానులు ఉంటే, ఇదే అదునుగా దొంగలు ఇంటి సామాన్లు దొంగలించే పనిలో పడ్డారు. గత నాలుగు రోజులుగా తమ ఇళ్లల్లో సామాన్లు పోతున్నాయని భవన యజమానులు



చెబుతున్నారు. దీంతో జీవిసి రోడ్ లోని భవన యజమానులు అర్బన్ సీఐ ను కలిసి తమ గోడు వినిపించి ఫిర్యాదు చేశారు. భవన యజమానులతో చర్చించిన అర్బన్ సీఐ అల్తాఫ్ హుస్సేన్ వారికి రక్షణ కల్పిస్తామని చెప్పారు. పోలీసులతో పాటు భవన యజమానుల నుండి ఓ వ్యక్తిని అటాచ్ చేయడం ద్వారా వారి ఇళ్ల కు రక్షణ కల్పించే టీమ్‌ను ఏర్పాటు చేయడం ద్వారా దొంగల బెడద లేకుండా ఉంటుందని చెప్పారు.

పురుగుమందుల తయారీ కేంద్రాల్లో తనిఖీ

ప్రజాశక్తి-నాదెండ్ల



మండలంలోని పురుగుమందుల తయారీ కేంద్రా లను తనిఖీ చేసిన పల్నాడు జిల్లా వ్యవసాయ అధికారి ఐ.మురళి శుక్రవారం తనిఖీ చేశారు. సాతులూరు లోని ముద్ర ఆగ్రో కెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్, కనపర్రు సమీపంలో మైనంపాడు వద్ద ఉన్న కిసాన్ ఆగ్రో కెమికల్స్, రాశి ఆగ్రో కెమికల్స్‌ను తనిఖీ చేశారు. యంత్రాల లైసెన్స్‌ను, సంబంధిత ధ్రువపత్రా లను పరిశీలించారు. తనిఖీలలో నరసరావుపేట ఎడిఎపి మస్తానమ్మ, రాజ్‌కుమార్, నాదెండ్ల ఏవో హరిప్రసాద్ పాల్గొన్నారు.



మిర్చి నిల్వలు

	బ్యాగులు
మిర్చి దిగుమతి	: 29,858
మిర్చి ఎగుమతి	: 32,393
మిర్చి నిల్వ	: 9,190

మిర్చి ధరలు

	రూపాయలలో
334	9,500 - 24,000
నెం.5	9,500 - 21,000
273	20,200 - 20,200
341	14,000 - 22,000
సూపర్10	18,000 - 18,000
	నాన్ ఎసి
తేజ	10,000 - 24,500
బడిగి	10,500 - 26,000
దేవనూరు డీలక్స్	12,500 - 21,500
తాలుకాయలు	5,000 -14,500
	ఎసి
334	15,500 - 24,000
నెం.5	22,500 - 22,500
273	14,000 - 14,000
341	14,000 - 22,000
4884	11,500 - 23,000
తేజ	9,000 - 24,000
బడిగి	16,000 - 26,000
దేవనూరు డీలక్స్	18,000 - 21,500
తాలుకాయలు	7,000 -13,000

విద్యార్థులకు కిట్స్ అందజేత

ప్రజాశక్తి-పెదనందిపాడు రూరల్: ప్రత్యేక అవస రాలు గల తమ పిల్లలకు అవసరమైన పరికరాల గల కిట్స్ ను ప్రభుత్వం అంద జేస్తుందని ఆ పరికరాలతో తమ పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని మండల విద్యా శాఖ అధికారి బాలసుబ్రహ్మణ్యం ఎంఈఓ-2 జాకబ్ లు అన్నారు. శుక్రవారం స్థానిక భవితా కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక అవసరాలు



గల విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశానికి ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ బాల బ్రహ్మాచారి అధ్యక్షత వహించారు. ఒక్కొక్కటి రూ. 8000 విలువ చేసే కిట్లను అన్నపర్రుకు చెందిన ఇద్దరు విద్యార్థులకు, పమిడివారి పాలెంకు చెం దిన ఇద్దరు విద్యార్థులకు, పెదనందిపాడు చెందిన ఒక విద్యార్థికి అంద జేశారు. ఇంటి వద్ద వాటిని ఎలా ఉపయోగించుకోవాలో ఐఆర్ఇటి పూర్ణచంద్రరావు వివరించారు.

ఎమ్మెల్యే రోశయ్యకు బార్ అసోసియేషన్ వినతి

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్



పట్టణంలోని కోర్టు భవనమును మార్చే ప్రక్రియలో భాగంగా శాసనసభ్యులు కిలారి వెంకట రోశయ్యని శుక్రవారం పొన్నూరు బార్ అసోసియేషన్ సభ్యులు మర్యాద పూర్వకంగా కలసి వినతిపత్రాన్ని అందించారు. పొన్నూరు న్యాయవాదులు, పొన్నూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సభ్యులందరూ ఎమ్మెల్యేను కలిశారు. పొన్నూరు కోర్టు భవ నం పూర్తిగా పాడైనందున కోర్టును రిపేర్లు చేయించే సమయంలో కోర్టు భవనం నిమిత్తం రోటరీ క్లబ్ ను ఇప్పించాల్సిందిగా కోరారు. ఎమ్మెల్యే స్పందించారు.

NAME CHANGE

I, Yakkali Hema Sudha Lakshmi, R/o Flat No:302, Lakshmi Enclave, L B Nagar, Mangalagiri, Guntur district-522503.A.P INDIA, have changed my name from Yakkali Hema Sudha Lakshmi to TUMMALAPUDI SUDHA LAKSHMI W/o T . Rangarao as vide affidavit dated 18-08-2023 before Notary.

IN THE COURT OF THE JUDGE FAMILY COURT AT KHAMMAM
M.C.NO. 53/2023

Between :
Komara Venkata Rama Devi ...Petitioner
And
Komara Vengaiah ... Respondent

NOTICE

To,
Komara Vengaiah, S/o Veeraswamy, Age : 33 yrs, Occu : Pvt. Employee, R/o H.No. 89-35, Opp. 7th Lane, Main Road, Nallakunta, Ward No. 26, Guntur - 522006. A.P.

Take notice that the above case is filed against you by the petitioner and the same is posted on 11-9-2023 for your appearance. You have the posted on 11-9-2023 at 10-30 AM before the Hon'ble Judge Family Court, Khammam either in person or through your Advocate failing which the case will be decided exparte.

// By the order of the Hon'ble Court//
Khammam,
Dt : 18-08-2023

Kondapally Jaganmohan Rao,
Advocate,
Khammam.
Cell : 8919057578

SATTENAPALLE MUNICIPALITY : SATTENAPALLE

e-Procurement Short Tender Notice
Short Tender Notice No. 15/2023-24/E1/SAPMPLTY, Dt.18-08-2023

1.	No. of Works	1.00 Nos.
2.	Total Value of Works	10.00 Lakhs
3.	Bid Document Download Starting Date	19-08-2023 11-00 AM
4.	Bid Document Download End Date	28-08-2023 2-00 PM
5.	Last Date & Time for receipt of bids	28-08-2023 3-00 PM
6.	Bid Opening Date	28-08-2023 4-00 PM

Further details can be seen @ e-Procurement market place at www.tender.apeprocurement.gov.in

Sd/- K.Shammy, Commissioner,
Sattenapalle Municipality, Sattenapalle.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT VIJAYAWADA
EP No. 111 of 2020
in
A.C.P No. 83 of 2019

Between:
Kapil Chits (Kosta) Pvt. Ltd
Governorpeta Branch, Vijayawada, Rep. by It's Assistant Divisional Manager ... DHR
AND
Jutike Ramesh and others
... JDRS

Notice to JDR No. 3,
Mutluri Veera Kishore, S/o. Yesobu, KEYMAN, PF No. IG070055, Engineering Department, SC Railway, Krishna Canel, Tadepalli Mandal, Guntur District (JDR No. 3)

Please take notice that the above Execution Petition had filed for Attachment of your salary for recovery of EP amount and the Hon'ble Court ordered notice to you and posted the matter to 24-08-2023 for your appearance. So you are here by requested to appear before the Hon'ble Principal Junior Civil Judge Court at Vijayawada to answer the execution Petition on 24-08-2023 at 10-30 A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.

(By order of the Hon'ble Principal Junior Civil Judge, Vijayawada)

A.PRASOON KUMAR
Advocate,
D.No.25-104,Yanamalakuduru
Vijayawada-7
Date of Adjournment: 24-08-2023
Vijayawada
16-08-2023

BEFORE THE ANDHRA PRADESH STATE CONSUMER DISPUTES REDRESSAL COMMISSION AT VIJAYAWADA
FAIA NO. 811/2023 IN F.A. NO. 118/2023

Between :
1) Abhinandana Housing Pvt. Ltd., Rep by its Managing Director, Kommalapati Sridhar S/o Lakshmaiah, 8/2, Arundalpet, Guntur.
2) Kommalapati Sridhar S/o Lakshmaiah, R/o D.No. 4-24-72/2, 5th Line, Mutyala Reddy Nagar, Guntur
.... Appellants / Opposite Parties
And
1) P.V. Narayana, S/o Venkataramaiah, D.No. 26-46-78, 3rd Lane, NGO Colony, Guntur city.
2) V.Prasuna Devi, W/o V.Mallikarjuna Rao, D/o P.V. Narayana, D.No. D.No. 26-46-78, 3rd Lane, NGO Colony, Guntur city.
... Respondents / Complainants

To,
R1 : P.V. Narayana, S/o Venkataramaiah, D.No. 26-46-78, 3rd Lane, NGO Colony, Guntur city.
R2 : V.Prasuna Devi, W/o V.Mallikarjuna Rao, D/o P.V. Narayana, D.No. D.No. 26-46-78, 3rd Lane, NGO Colony, Guntur city.

పై నెంబరు అప్పీలు దావాలో FAIA No. 811/2023లో R1 and R2 అయిన మీకు నోటీసు నిమిత్తం శ్రీయుత కోర్టువారు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ఆర్డరు వేస్తూ ది. 24-08-2023కి వాయిదా వేసినారు. కావున ఆరోజున ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి యెదుట మీరు స్వయంగా గానీ, మీ తరఫు వకీలు ద్వారా గానీ హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేనిచో మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

వాయిదాతేది: 24-8-2023

శ్రీదేవి జంపని,
అప్పీలెంట్స్/ఆపోజిట్ పార్టీలు తరఫు న్యాయవాది,
గుంటూరు.

ప్రకటన
మహారాజశ్రీ ఆంధ్రప్రదేశ్ కో-ఆపరేటివ్ ట్రిబ్యునల్, విజయవాడ.
ఓ.పి. నెం. 60/2022

బిట్వీన్ :
బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ మ్యూచువల్ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్, విజయవాడ
... పిటీషనరు
అండ్
గంది డేవిడ్‌రాజు మరియు ఇతరులు (2)
... రెస్పాండెంట్స్

ఆర్1 : గంది డేవిడ్‌రాజు, తండ్రి : జార్జ్, డోర్ నెం.34-2-66/1, వార్డు నెం.1, శారదా కాలనీ, 3వ లైను, అమరావతిరోడ్డు, గుంటూరు.

ఈ పై నెంబరు గల పిటీషనులో 1వ ప్రతివాది అయిన మీకు పైన గల ట్రిబ్యునల్ వారి నుండి పిటిషన్ సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సబ్‌స్టిట్యూట్ సర్వీస్ ద్వారా పేపరులోప్రకటనకు ఆర్డరు వేసినారు. సదరు ఆర్డరు ప్రకారం ది.01-09-2023 ఉదయం 10-30 గం.లకు పై గల ట్రిబ్యునల్ వారి యెదుట మీరు స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ హాజరై తమకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల శ్రీ ట్రిబ్యునల్ వారిచే మీకు పరోక్షంగా తీర్మానించ బడునని యిందుమూలంగా తెలియజేయడమైనది.

(శ్రీ ట్రిబ్యునల్ వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదాతేది: 1-9-2023

ఇట్లు
శ్రీ వరప్రసాద్, పి.వి.వి.,
శ్రీమతి శివకుమారి కె.
న్యాయవాదులు,
డోర్ నెం. 27-9-1, విష్ణువర్ధనరావు వీధి, సూర్యారావుపేట, విజయవాడ.
ఎన్‌టిఆర్ జిల్లా - 520002.

పురపాలక సంఘ కార్యాలయం, తెనాలి

ఆర్.ఓ.సి. నెం. 87/2022/ఎ1 తేది : 18-8-2023

బహిరంగ వేలము నోటీసు

తెనాలి పురపాలక సంఘ పరిధిలోని దిగువ తెలిపిన షాపు రూములకు సంబంధించి బహిరంగ వేలము నోటీసు ఈ క్రింద తెలియజేయబడిన విధముగా ది. 26-8-2023 శనివారం ఉదయం 11-00 గం.లకు పురపాలక సంఘ కార్యాలయము నందు మున్సిపల్ కమీషనరుగారిచే గాని లేక వారి అనుమతి పొందిన మరి ఏ ఇతర అధికారిచే గాని బహిరంగ వేలము నిర్వహించబడును. ఇందుపై సదరు షాపు రూఐములు ప్రస్తుతం రిపేరు చేయించుకొన వలసియున్నందున, సదరు షాపు యొక్క లీజు హక్కులు పొందిన తదుపరి మీ యొక్క స్వంత ఖర్చులతో రిపేరు చేయించుకొనవలసియుండును.

వ.నెం.	వేలం నిర్వహణ అంశము పేరు	ప్రారంభ ధరావత్తు (రూ.)	దాఖలు చేయవలసిన సాల్వెన్సీ
1.	ఎ.వి.ఆర్. మార్కెట్ గోడౌన్స్- షాపు నెం.3	10,000/-	1,00,000/-
2.	ఎ.వి.ఆర్. మార్కెట్ గోడౌన్స్-షాపు నెం.7	10,000/-	1,00,000/-
3.	ఊర ట్యాంక్ మునిసిపల్ షాపులు-1	10,000/-	1,00,000/-

వేలం పాటలో పాల్గొనదలచిన వారు ముందుగా పై ప్రకటించిన విధముగా ధరావత్తు సొమ్ము, సాల్వెన్సీ ధ్రువపత్రము మరియు ఇ.సి. ధ్రువపత్రములు ముందుగా దాఖలు చేసి వేలములో పాల్గొనవలెను. సాల్వెన్సీ ధ్రువపత్రము లేనివారు సాల్వెన్సీ మొత్తమును నగదు రూపములో పురపాలక సంఘమునకు చెల్లించి పాటలో పాల్గొనవచ్చును. వేలం తేదీలు మార్పు చేయు విషయములో కమీషనర్ గారికి పూర్తి అధికారము కలదు. ఇతర వివరములు కార్యాలయ పనివేళల యందు రెవిన్యూ సెక్షన్ నందు సంప్రదించి తెలుసుకొనవచ్చును.

సం/- కమీషనర్,
తెనాలి పురపాలక సంఘము

దసరా నాటికి 1500 ఇళ్లన్నా పూర్తవ్వాలి

గృహ నిర్మాణంపై సమీక్షలో మంత్రి రజిని ఆదేశం - పసుమర్రు లే అవుట్ పరిశీలన

ప్రజాశక్తి - చిలకలూరిపేట

జగనన్న కాలనీల్లో నిర్మాణంలో ఉన్న ఇళ్లన్నీ దసరా నాటికి పూర్తి చేయాలని అధికారులనను వైద్యారోగ్య శాఖ మంత్రి విడదల రజిని ఆదేశించారు. గృహ నిర్మాణంపై అధికారులతో స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాలులో మంత్రి శుక్రవారం సమీక్షించారు. దసరా నాటికి కనీసం 1500 ఇళ్లయినా పూర్తవ్వాలన్నారు. లే అవుట్లలో తాగునీటి వసతి, విద్యుత్, డ్రెయినేజీ, రోడ్లు తదితర సదుపాయాలు కల్పించామని, ఇంకెక్కడైనా చేయాల్సి ఉంటే వెంటనే పూర్తి చేయాలని చెప్పారు. నిర్మాణదార్లకు బిల్లులు సకాలంలో మంజూరు చేయాలని, పసుమర్రు లే అవుట్‌కు అప్రోచ్ రోడ్డును అభివృద్ధి చేయాలని అన్నారు. ఇళ్ల నిర్మాణం ప్రారంభించని వారితో సమావేశాలు నిర్వహించాలని, నిర్మాణానికి వారిని ప్రోత్సహించాలని సూచించారు. హౌసింగ్ కార్పొరేషన్ ఎమ్‌డి లక్ష్మిషా మాట్లాడుతూ బిల్లులు వెంటనే మంజూరయ్యేలా చూస్తామన్నారు. పసుమర్రు లే అవుట్ రాష్ట్రంలోనే అతిపెద్ద లే అవుట్లలో ఒకటని, దీన్ని మోడల్ కాలనీగా అభివృద్ధి చేస్తామని అన్నారు. పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ మాట్లాడుతూ లే అవుట్లకు అప్రోచ్ రోడ్లను వెంటనే అభివృద్ధి చేస్తామని చెప్పారు. తొలుత పసుమర్రు లే అవుట్‌ను మంత్రి, అధికారులు పరిశీలించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


లే అవుట్ పరిశీలనలో మంత్రి రజని, ఇతర అధికారులు

మోటారు రిపేరుకు వెళ్తూ రైతు మృతి

మరొకరికి తీవ్ర గాయాలు - ద్విచక్ర వాహనాన్ని ఆర్టీసీ బస్సు ఢీ కొట్టడంతో ప్రమాదం

ప్రజాశక్తి - వినుకొండ

మోటారును బాగు చేయించుకొస్తానని వెళ్లిన వ్యక్తి మృతి చెందాడనే కబురు ఆ కుటుంబాన్ని తీవ్ర శోకంలో ముంచింది. ఆర్టీసీ బస్సు ఢీకొని రైతు దుర్మరణం పాలైన ఘటన మండలంలోని చీకటిగలపాలెం అడ్డరోడ్డు వద్ద శుక్రవారం జరిగింది. వినుకొండ పట్టణ సిఐ సాంబశివరావు వివరాల ప్రకారం.. నూజెండ్ల మండలం పాతనాగిరెడ్డిపల్లికి చెందిన గోగ నాగేశ్వరరావు (46) అదే గ్రామానికి చెందిన నాదెండ్ల మోహన్‌రావుతో కలిసి వ్యవసాయ మోటారు మరమ్మతు కోసం ద్విచక్ర వాహనంపై వినుకొండకు వస్తున్నారు. చీకటిగలపాలెం అడ్డరోడ్డు రైల్వే పై ఓవర్ బ్రిడ్జి వద్దకు రాగానే వీరి వాహనాన్ని ఎర్రగొండపాలెం వైపు వెళ్తున్న వినుకొండ ఆర్టీసీ డిపోకు చెందిన బస్సు ఎదురుగా ఢీ కొట్టింది. నాగేశ్వరరావు అక్కడికక్కడే మృతి చెందగా తీవ్రంగా గాయపడిన మోహన్‌రావును 108లో వినుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో ప్రాథమిక చికిత్స అనంతరం నరసరావుపేటకు తరలించారు. నాగేశ్వరరావు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వినుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. మరో వాహనాన్ని బస్సు ఓవర్ టేక్ చేసే సమయంలో ప్రమాదం వాటిల్లినట్లు భావిస్తున్నారు. ప్రమాదానికి కారణమైన డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు.



నాగేశ్వరరావు మృతదేహం వద్ద విలపిస్తున్న కుటుంబీకులు.. మృతుడు నాగేశ్వరరావు (ఫైల్)

ముద్ద కోసం ఎదురు చూసే జనం లేరు

మండలానికో అన్న క్యాంటీన్ ప్రకటనపై ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు విమర్శ

ప్రజాశక్తి - వినుకొండ

రాష్ట్రంలో ముద్ద కోసం ఎదురుచూసే ప్రజలు లేరని, మండలానికి ఒక అన్నా క్యాంటీన్ పెట్టి ప్రజలను బిక్షగాళ్లలాగా చూడాలనుకోవటం చంద్రబాబుకు సరికాదని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. స్థానిక వైసిపి కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. మండలానికి ఒక అన్న క్యాంటీన్ పెడతానని చంద్రబాబు చెబుతున్నారని, ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని, రోజువారి కూలీ రూ.500 వస్తోందని, మీరు పెట్టే ముద్ద కోసం ప్రజలు ఎవరూ ఎదురు చూడటం లేదని ఎద్దేవ చేశారు. టిడిపి అధికారంలోకి వస్తే రైతుకు రూ.20 వేలు ఇస్తానని హామీ ఇస్తున్న చంద్రబాబుకు టిడిపి పాలనలో ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. రైతు రుణమాఫీ చేస్తానని చెప్పి దగా చేశారని విమర్శించారు. ఆక్వా, చేనేత రైతులు అప్పుడు కనిపించలేదా అని ప్రశ్నించారు. రైతు ఆత్మహత్యలంటూ తప్పుడు రికార్డులు చూపిస్తున్నారన్నారు. పంట రుణాలు, ఇన్పుట్ సబ్సిడీలు పంటలకు మద్దతు ధర కల్పిస్తూ వైసిపి ప్రభుత్వం రైతులను ఆదుకుంటుందని అన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో రైతులను ఆదుకోవడం చేతకాని చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే రైతులను ఎలా ఆదుకుంటారో చెప్పాలని డిమాండ్ చేశారు. అనేక హామీలిచ్చి గతంలో మోసం చేసిన చంద్రబాబును ప్రజలు విశ్వసించే పరిస్థితిలో లేరని, ఈ విషయాన్ని ఆయన గుర్తించాలని అన్నారు.


విలేకర్లతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు


ఎన్నిక జరగనున్న బొమ్మరాజుపల్లి పోలింగ్ స్టేషన్

ఉదయం 7 గంటల నుండి పోలింగ్

ప్రజాశక్తి-ఈపూరు

మండలంలోని బొమ్మరాజుపల్లి, ఉప్పరపాలెం పంచాయతీల్లో 3 వార్డులకు ఉప ఎన్నికలు శనివారం జరగనున్నాయి. పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు సిద్ధమయ్యాయి. బొమ్మరాజుపల్లిలో 1, 7వ వార్డులు, ఉప్పరపాలెంలో 8వ వార్డు సభ్యులు మరణించడంతో ఉప ఎన్నిక నిర్వహిస్తున్నారు. ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ ఉంటుంది. రెండు గంటల తర్వాత ఓట్లు లెక్కించి ఫలితాలు వెల్లడిస్తారు.


ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఎంపిడిఒ బండి శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి - నకరికల్లు

గుండ్లపల్లిలోని 5వ వార్డుకు ఉప ఎన్నిక నిర్వహిస్తామని ఎంపిడిఒ బి.శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఎన్నిక ఏర్పాట్లను ఆయన శుక్రవారం పరిశీలించారు. ముగ్గురు అభ్యర్థులు పోటీలో నిలిచారని, 534 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. పోలింగ్ నేపథ్యంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పూర్తిస్థాయి బందోబస్తు పోలీసులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ప్రజాశక్తి - అమరావతి

ధరణికోట 11వ వార్డు, ఎండ్రాయి 2వ వార్డుకు ఉప ఎన్నికలు నిర్వహిస్తామని ఎంపిడిఒ ఉమాదేవి తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. పోలింగ్ ముగిసిన వెంటనే ఓట్ల లెక్కింపు, విజేతల ప్రకటన ఉంటుందని, ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. పోలింగ్ నిర్వహణకు స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు.



ఉద్యోగుల గ్రీవెన్స్‌కు 20 ఫిర్యాదులు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఎంప్లాయీస్ గ్రీవెన్స్ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ అన్నారు. కలెక్టరేట్‌లోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్పందన హాలులో జిల్లా వ్యాప్తంగా ఉద్యోగుల సమస్యలపై వినతులను శుక్రవారం స్వీకరించారు. 20 మంది ఉద్యోగులు తమ సమస్యలను వినతి పత్రాలిచ్చారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం, పలు శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.


సమీక్షలో మాట్లాడుతున్న జెసి శ్యాంప్రసాద్

అభివృద్ధి, సంక్షేమ పథకాలను నూరుశాతం పూర్తి చేయాలి : జెసి

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

అభివృద్ధి, సంక్షేమ పథకాలను నూరుశాతం పూర్తి చేయాలని అధికారులను పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ఆదేశించారు. నరసరావుపేట కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో శుక్రవారం వెబెక్స్ ద్వారా అధికారులతో సమీక్షించారు. అసైన్‌మెంట్‌గా ఉన్న వ్యవసాయ అనుకూల భూములపై చర్చించారు. సాగులో ఉన్న లంక భూముల వివరాలను సేకరించి సాగు చేసుకుంటున్న రైతులకు అర్హతను గుర్తించాలని, వారికి యాజమాన్య హక్కులు కల్పించాల్సి ఉందని చెప్పారు. 'జగనన్నకు చెబుదాం' లో వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించాలని, ఓటీఎస్, భూ రీ సర్వే, నీటి తీరువా శిస్తు వసూలు, ఓటర్ల జాబితా, ఇతర అంశాలపై చర్చించి పనుల పూర్తికి ఆదేశించారు. డిఆర్ఒ వినాయకం, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళి, సివిల్ సప్లయీస్ అధికారి పద్మశ్రీ, జిల్లా మార్కెటింగ్ మేనేజర్ వరలక్ష్మి, ఆర్‌డిఒలు, తహశీల్దార్లు పాల్గొన్నారు.

నవోదయ ప్రవేశ గడువు పొడిగింపు

ప్రజాశక్తి - రెంటచింతల

చిలకలూరిపేట సమీపంలోని మద్దిరాల జవహర్ నవోదయ విద్యాలయంలో 2023-24 సంవత్సరానికి గాను 6వ తరగతిలో ప్రవేశానికి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునే గడువును ఈ నెల 25వ తేదీ వరకు పొడిగించినట్లు ఎంఇఒ శివనాగేశ్వరరావు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

20న జన విజ్ఞాన వేదిక మహాసభ

ప్రజాశక్తి - మాచర్ల

సమాజ పురోగమనానికి, శాస్త్ర విజ్ఞానం ఎంతో అవసరమని, దానిని తెలియజేసేందుకు జన విజ్ఞాన వేదిక (జెవివి) పని చేస్తోందని వేదిక పల్నాడు జిల్లా గౌరవాధ్యక్షులు కె.ఆదినారాయణ అన్నారు. ఈ నెల 20వ తేదీన జనవిజ్ఞాన వేదిక 17వ జిల్లా మహాసభ స్థానిక కృష్ణవేణి జూనియర్ కళాశాలలో జరగనున్నట్లు ఆయన శుక్రవారం తెలిపారు. పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలో ఆదివారం ఉదయం 10 గంటలకు విజ్ఞాన వేదిక చేస్తున్న కృషి సమాజానికి సైన్స్ ఆవశ్యకత మూఢనమ్మకాలు, ప్రభావం వంటి విషయాలపై వక్తలు ప్రసంగిస్తారని తెలిపారు. యువత, విద్యార్థులు, సైన్స్ అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ప్రజాశక్తి
గుంటూరు
5
శనివారం 19 ఆగస్టు 2023

అంగన్వాడీ సమస్యలను పరిష్కరించాలి

3వ రోజు జీపు జాతాకు ఘన స్వాగతం

పెదనందిపాడు, కాకుమాను, ప్రత్తిపాడు, పొన్నూరు మండలాల్లో పర్యటన

అంగన్వాడీ సమస్యలు పరిష్కారానికి ఉద్యమించాల్సిన అవసరం ఉందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై నేతాజీ పిలుపిచ్చారు. శుక్రవారం ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీ పోరుయాత్ర3వ రోజు పెదనందిపాడు, కాకుమాను, ప్రత్తిపాడు, పొన్నూరు మండలాల్లో పర్యటించింది.


ప్రత్తిపాడులో జాతాకు స్వాగతం

ప్రజాశక్తి - పెదనందిపాడు

పెదనందిపాడు ఎంఇఒ కార్యాలయంలో అంగన్వాడీ జీపుజాతా సమావేశం నిర్వహించారు. సమావేశంలో అంగన్వాడీల సంఘం గౌరవ అధ్యక్షులు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై నేతాజీ మాట్లాడుతూ అంగన్వాడి వర్కర్ల సమస్యలపై గుంటూరు జిల్లాలో 16వ తేదీ నుండి 19వ తేదీ వరకు పోరుయాత్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం హామీ ఇచ్చిన ప్రకారం తెలంగాణ కన్నా అదనంగా జీతాలు ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి ఇవ్వాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, హెల్పర్ల ప్రమోషన్ లో రాజకీయ జోక్యం నివారించాలని, పిల్లలకు అమ్మ ఒడి, యూనిఫారం ఇవ్వాలని, సర్వీసులో ఉండి చనిపోయిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, బీమా అమలు చేయాలని, 2017 నుండి పెండింగ్లో ఉన్న టిఏ బిల్లులు ఇవ్వాలని, తదితర డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఈ పోరుయాత్ర నిర్వహిస్తున్నామని, ప్రభుత్వం ఈ సమస్యలను పరిష్కరించే వరకు పోరాటం కొనసాగుతుందని తెలిపారు. అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఎన్ రమా సుష్మ మాట్లాడుతూ అంగన్వాడీ సెంటర్లలో వంట పాత్రలు, ఫర్నిచర్, విద్యుత్, గ్యాస్, మంచినీటి సమస్యలను పరిష్కరించాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, వేతనం తో కూడిన మెడికల్ లీవ్ ఇవ్వాలని, లబ్ధిదారులకు నాణ్యమైన ఆహారం అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు కాకుమాను నాగేశ్వరరావు, అంగన్వాడి ప్రత్తిపాడు ప్రాజెక్టు కమిటీ నాయకులు జి ప్రేమలత, కే పద్మ, పి నవరత్నమణి, పెదనందిపాడు అంగన్వాడి యూనియన్ అధ్యక్షురాలు పి శివ పార్వతి, కార్యదర్శి యు శ్రీదేవి పాల్గొన్నారు. **ప్రజాశక్తి - ప్రత్తిపాడు** :అంగన్వాడీలకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీఇవ్వాలని నాయకులు డిమాండ్ చేశారు. డిమాండ్ చేశారు. అంగన్వాడీల జీపు జాత యాత్ర శుక్రవారం సాయంత్రం ప్రత్తిపాడు వచ్చిన సందర్భంగా అంగన్వాడి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.దీప్తి మనోజ మాట్లాడారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్


పొన్నూరు జాతా సందర్భంగా సభలో మాట్లాడుతున్న వై.నేతాజీ

గుంటూరు జిల్లా గౌరవాధ్యక్షులు వై నేతాజీ మాట్లాడుతూ అంగనవాడి వర్కర్స్ ఐక్యమత్యంగా పోరాడితేనే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. అంగనవాడి కేంద్రాల్లో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, పోరాటాలతోనే ఏప్రభుత్వం అయినా దిగొస్తుందని అన్నారు. ప్రత్తిపాడు ప్రాజెక్టు కార్యదర్శి కె.పద్మ మాట్లాడుతూ అంగన్వాడీల పోరాటం వివిధ రంగాల్లో పనిచేసేకార్మికులకు స్ఫూర్తిదాయకంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో యూనియన్ ప్రత్తిపాడు ప్రాజెక్టు కోశాధికారి నగరాజకుమారి, కమల జ్యోతి, జిక్కి, శివపార్వతి, సిఐటియు జిల్లా కార్యదర్శి బి లక్ష్మణరావు ప్రసంగించారు.**ప్రజాశక్తి - పొన్నూరు రూరల్** :పొన్నూరులో అంగన్వాడీ జీపు జాతకు ప్రాజెక్టు అంగన్వాడీలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్థానిక సిఐటియు కార్యాలయంలో జరిగిన సభలో నాయకులు ప్రసంగించారు. అంగన్వాడీ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వ్యవహరిస్తుం దన్నారు. తక్షణమే సమస్యలను పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని లేనియెడల రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటానికి అంగన్వాడీలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై నేతాజీ, అధ్యక్షులు దండా లక్ష్మీనారాయణ, యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రమా సుష్మ, దీప్తి మనోజ, యూనియన్ సెక్టార్ అధ్యక్షులు జి విజయకుమారి, నాయకులు పద్మజ, అనురాధ, కృష్ణకుమారి, సుజాత, పిడి విజయలక్ష్మి, ఎస్ రమేష్‌బాబు పాల్గొన్నారు.


ప్రత్తిపాడు సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మణరావు

6న చలో రాజ్‌భవన్‌కు తరలిరండి

ప్రజాశక్తి-గుంటూరు

జిఒ 1ని రద్దు చేయాలని సెప్టెంబర్ 6న జరిగే చలో రాజ్‌భవన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని గుంటూరు నగర ఆటో డ్రైవర్స్ యూనియన్(సిఐటియు అనుబంధం) జిల్లా గౌరవాధ్యక్షులు షేక్.మస్తాన్‌వలి పిలుపునిచ్చారు. శుక్రవారం బ్రాడీపేట, సిఐటియు కార్యాలయంలో జరిగిన ఆటో యూనియన్ నగర కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఆటో కార్మికులు కరోనా అనంతరం బాడుగలు లేక, ఫైనాన్స్ కిస్తీలు కట్టలేక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటుంటే రాష్ట్ర ప్రభుత్వం జిఒ 21 తీసుకొచ్చి ఆటో డ్రైవర్లపై ఫీజులు విపరీతంగా పెంచిందని, పెనాల్టీలు విధిస్తుందని విమర్శించారు. అలాగే డీజిల్, నిత్యావసర సరుకుల ధరలు పెరిగి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. జిఒ 21ని రద్దు చేయాలని, పెంచిన పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించాలని, వాహనాల డ్రైవర్లకు సంక్షేమ చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారానికి సెప్టెంబర్ 6న జరిగే చలో రాజ్‌భవన్ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు గుంటూరు నగర పశ్చిమ ప్రధాన కార్యదర్శి బి.ముత్యాలరావు, యూనియన్ నగర కమిటీ సభ్యులు జి.కొండలు, గండ్ల మరియదాసు, సునీల్, మల్లికార్జునరావు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మస్తాన్‌వలి



సమస్యను పరిష్కరించకుంటే ఆందోళన ఉధృతం

ప్రజాశక్తి-పెదకాకాని

గ్రామపంచాయతీ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని ఏపీ గ్రామపంచాయతీ అండ్ ఎంప్లాయీస్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో శుక్రవారం ఎండిఒ ఆఫీస్ వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ మండల గౌరవ అధ్యక్షులు నన్నపనేని శివాజీ మాట్లాడుతూ నిత్యావసరాలు విపరీతంగా పెరిగాయని కార్మికులకు రూ.6వేలు ఇస్తే వారు ఏమి తిని బ్రతకాలన్నారు. కనీస వేతనం ఇవ్వాలని, పిఎఫ్, ఇఎస్ఐ, పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, సబ్బులు, నూనె, యూనిఫామ్, గుర్తింపు కార్డులు ఇవ్వాలని ప్రతినెల జీతాలు చెల్లించాలని టెండర్ ఆర్డర్ ప్రతిపాదనలు ఇంతవరకు పంపించలేదని వెంటనే పంపించాలని డిమాండ్ చేశారు ధర్నా అనంతరం ఎండిఒ మల్లికార్జునరావు ఇఒపిఆర్‌డి పెదకాకాని గ్రామపంచాయతీ కార్యదర్శి సాంబశివరావు గుమస్తా రాజారాం పంచాయతీ కార్మికులతో చర్చలు జరిపారు. మంగళవారం లోపు సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్మికులు మాట్లాడుతూ సమస్యలు పరిష్కారం కాకపోతే నిరవధిక సమ్మె చేపడతామన్నారు. కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్షురాలు పి ఆదిలక్ష్మి, సురేష్ రామస్వామి, నాగలక్ష్మి ,వరికుంటపాల్గొన్నారు

పారిశుధ్య కార్మికుడు శ్రీనివాసరావు కన్నుమూత

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్



రాజధాని గ్రామమైన నీరుకొండలో సిఆర్‌డిఎ పరిధిలో పారిశుధ్య కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్న నల్లగొండ శ్రీనివాసరావు(45) అనారోగ్యంతో శుక్రవారం ఉదయం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో కన్నుమూశారు. శ్రీనివాసరావు భౌతికకాయంపై పారిశుధ్య కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు ఎం రవి, సిఐటియు రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం భాగ్యరాజు, నాయకులు నల్గొండ కోటేశ్వరరావు, కే అరుణ్ కుమార్, వీర్లంకమ్మ, దేవి, రమాదేవి, మరియమ్మ, చిన్న లక్ష్మి, సామ్రాజ్యం, నాగేంద్రం, మంగమ్మ, టి.కృష్ణారావు, నాగేశ్వరరావు తదితరులు నివాళులర్పించారు.

అనుమానాస్పద స్థితిలో పారిశుధ్య కార్మికుడు మృతి

ప్రజాశక్తి - తెనాలి

పట్టణంలో పారిశుధ్య కార్మికుడు అనుమానాస్పద మృతి పై పట్టణ టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. వారు వెల్లడించిన వివరాల ప్రకారం స్థానిక నందులపేట, జండా చెట్టు వీధి నరేంద్ర దేవ్ కాలనీ కి చెందిన ఎర్రంశెట్టి నాగరాజు (40) అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. నాగరాజు మున్సిపాలిటీ ఎనిమిదవ డివిజన్‌లో కాంట్రాక్ట్ కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్నారు. గురువారం రేపల్లెలో బంధువుల ఇంటికి భార్య యామినితో కలిసి పరామర్శకు వెళ్ళాడు. తిరిగి తెనాలి చేరిన తర్వాత, తను తర్వాత ఇంటికి వస్తానని చెప్పి భార్యను పంపించేశాడు. రాత్రి అయినా నాగరాజు ఇంటికి రాకపోవడంతో భార్య నాగరాజుకి ఫోన్ చేసింది. వస్తున్నానని బదిలిచ్చి కూడా రాకపోవడంతో తిరిగి యామిని ఫోన్ చేయగా ఫోన్ స్విచ్ ఆఫ్ వచ్చింది. అయితే అతని ఇంటి సమీపంలోనే పబ్లిక్ టాయిలెట్స్ వద్ద నాగరాజు మృతి చెంది ఉండటాన్ని గుర్తించి స్థానికులు శుక్రవారం పోలీసులకు సమాచారం ఇచ్చారు. మద్యం మత్తులో మృతి చెంది ఉండవచ్చునని పోలీసులు భావిస్తున్నట్లు సమాచారం. అకస్మాత్తుగా జరిగిన ఘటనతో భార్య బోరున విలపించింది. టూ టౌన్ పోలీసులు మృతుని వివరాలు సంఘటన నేపథ్యాన్ని తెలుసుకుని విచారణ చేపట్టారు.


మాట్లాడుతున్న పాశం రామారావు

రాజకీయ పరిణామాలపై 25న గుంటూరులో సభ

హాజరు కానున్న సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు

జయప్రదం చేయాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు పిలుపు

ప్రజాశక్తి-తాడేపల్లి :దేశంలో సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం మొట్టమొదట పిలుపునిచ్చింది కమ్యూనిస్టులేనని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు చెప్పారు. సిపిఎం పట్టణ నాయకులు వేముల దుర్గారావు అధ్యక్షతన శుక్రవారం రాత్రి ప్రకాష్‌నగర్‌లో సభ నిర్వహించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయ పరిణామాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై ఈ నెల 25న గుంటూరులోని వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో మూడు గంటలకు జరిగే సభకు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సభలో సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు పాల్గొంటారని తెలిపారు. స్వాతంత్ర పోరాటంలో కులమతాలకు అతీతంగా ప్రజానీకం పెద్దఎత్తున త్యాగాలు చేసిందని శ్లాఘించారు. స్వాతంత్ర పోరాటంలో ఏ పాత్ర లేని బిజెపి, ఆర్ఎస్ ఎస్, భజరంగ్‌దళ్ రాజకీయాల్లో మతత్వాన్ని మొదలు పెట్టాయన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి, ప్రతిపక్ష టిడిపిలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న బిజెపిని ప్రశ్నించడంలేదని దుయ్య బట్టారు. సర్ ఛార్జీల పేరుతో విద్యుత్ భారాలు మోపుతున్నారని విమర్శించారు. రైతుల పంట పొలాలపై మోటార్లకు మీటర్లు పెట్టే విధానాన్ని తీసుకురానున్నారని హెచ్చరిం చారు. సభలో సిపిఎం పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు, కార్యదర్శి వర్గ సభ్యులు గాదె సుబ్బారెడ్డి పాల్గొన్నారు. ముందుగా వక్తలను సిపిఎం నులకపేట కార్యదర్శి ఎ.శౌరిబర్తులం ఆహ్వానించారు.



మహిళలపై దాడులకు నిరసనగా

సుందరయ్య నగర్‌లో కొవ్వొత్తుల ప్రదర్శన

ప్రజాశక్తి - తాడేపల్లి : దేశ వ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న దాడులకు, అత్యాచారాలకు నిరసనగా మొదటి శ్రావణ శుక్రవారం సందర్భంగా తాడేపల్లి పట్టణంలోని సుందరయ్య నగర్ - లీలాసుందరయ్య కళా వేదికపై మహిళలు క్యాండిల్స్ ర్యాలీ నిర్వహించారు. మహిళలకు భద్రత కల్పించే విధంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని నినదించారు. 76 సంవత్సరాలు స్వతంత్ర భారతంలో మహిళలపై అత్యాచారాలు సిగ్గుచేటని, మను ధర్మం పేరిట మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు నివారించాలని పెద్ద పెట్టున నినాదాలు చేశారు. అనంతరం పలు అఘాయిత్యాలలో బాధితులకు నివాళులర్పిస్తూ వంద మంది మహిళలు క్యాండిల్స్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఐద్వా పట్టణ కార్యదర్శి పి. గిరిజ, స్థానిక ఐద్వా కార్యదర్శి జ్యోతి, మరియు అరుణ, విజయలక్ష్మి, జయశ్రీ, రాజేశ్వరి, నాగేశ్వరి, ఉష , రమణ, దుర్గ, తదితరులు పాల్గొన్నారు.



సాధికారిక చైర్మన్‌గా హనుమంతరావు

ప్రజాశక్తి - మంగళగిరి

జిల్లా కాపు రిజర్వేషన్ సాధికారిక చైర్మన్‌గా మంగళగిరి చెందిన రేమిని శెట్టి హనుమంతరావు ను నియమించారు. ఈ మేరకు రాష్ట్ర కాపు సంఘం అధ్యక్షులు ఎల్ ఈశ్వరరావు నియామక పత్రాన్ని అందజేశారు. హనుమంతరావు నియామకం పట్ల మంగళగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ షేక్ సలీం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కే కష్ణారావు, సీనియర్ నాయకులు గోలి సాంబశివరావు, జి అర్జున్ రావులు అభినందనలు తెలిపారు.



మాట్లాడుతున్న చుక్క చంద్రపాల్

దళిత మహిళపై దాడి అమానుషం

ప్రజాశక్తి-సత్తెనపల్లిటౌన్

దళిత మహిళపై దాడి అమానుషం అని ఈ ఘటనను తాము తీవ్రంగా ఖండిస్తున్నాం అని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చుక్క చంద్రాపాల్ అన్నారు . శుక్రవారం ఆయన స్థానిక పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులతో కలసి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో దళితులపై దాడులు పెరిగాయి అన్నారు . ప్రతి నిత్యం రాష్ట్రంలో ఏదోక ప్రాంతంలో దాడులు జరుగుతూనే వున్నాయి అన్నారు . అందులో భాగంగా ఈ నెల 24న ఒంగోలు జిల్లా దర్శి మండలం బొట్లపాలెం గ్రామంలో దళిత మహిళపై అగ్ర కులానికి చెందిన కొందరు వ్యక్తులు దాడి ఘటన వెలుగులోకి వచ్చిన ఆ జిల్లా మంత్రి ఈ ఘటనపై పెదవి మెదపక పోవటం విచారకరం అన్నారు . ఈ రాష్ట్ర హోం మంత్రి మహిళా అయినప్పటికీ ఈ ఘటనపై ఏటువంటి ప్రకటన చేయకపోవటాన్ని తమ పార్టీ తీవ్రంగా ఖండిసున్నట్లు చెప్పారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఈ ఘటనపై తక్షణం విచారణ చేపట్టి బాధిత మహిళకు న్యాయంతో పాటు ఘటనకు బాధ్యులు ఆయన వారిని గుర్తించి ఇటువంటి ఘటనలు పునరావతం కాకుండా కటిన చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో డి. జ్ఞాన్ రాజ్ పాల్ , వేదాద్రి టి రామకష్ణ , జి. ఖన్నా, జె పాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

నేతాజీ సుభాష్ చంద్రబోస్ కు నివాళి

ప్రజాశక్తి - దాచేపల్లి

మండలం దాచేపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్వతంత్ర సమరయోధుల నేతాజీ సుభాష్ చంద్రబోస్ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యాలయంలో నేతాజీ కి ఘనంగా నివాళులర్పించారు.. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి కలలపాడు జానీ మాట్లాడుతూ.. భారతదేశంలో బ్రిటిష్ దాశ్య శంగాల నుంచి విడిపించటానికి ప్రత్యక్ష సాయిధ పోరాటం చేసి అమరుడైన నేతాజీ భారత జాతికి స్ఫూర్తిదాయకమన్నారు.



బస్సు యాత్రను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-పెదకూరపాడు

సిపిఐ బస్సు యాత్రను జయప్రదం చేయాలని సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్ కోరారు. శుక్రవారం పెదకూరపాడు మండలంలోని తాళ్లూరులో విలేకరుల సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ ఈ నెల 27వ తేదీన పల్నాడు జిల్లాలో సిపిఐ బస్సు యాత్ర జరుగుతుందన్నారు.

టిడిపి నాయకుల ఆర్ధిక సాయం

ప్రజాశక్తి - పెదకూరపాడు

అనారోగ్యంతో మృతి చెందిన లగడపాడుకి చెందిన ఇంటూరి కోటేశ్వరావు కుటుంబానికి టిడిపి నాయకులు ఆర్థికిసాయం అందజేశారు. ఆ కుటుంబానికి రూ.5000 శుక్రవారంనాడు అందజేశారు. కోటేశ్వరరావు అనారోగ్యంతో మర ణించారు. పెదకూరపాడు మాజీ ఎమ్మెల్యే శ్రీధర్, పార్టీ నాయకుల ద్వారా ఈ సాయాన్ని అందజేశారు. టిడిపి నాయకులు రమేషు, ఆంజనేయులు, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

డ్వాక్రా రుణాల్లో పొరపాట్లకు తావివ్వొద్దు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

డ్వాక్రా మహిళలకు రుణాలు ఇప్పించే క్రమంలో ఏ మాత్రం పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసు కోవాలని డిఆర్డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. బాలు నాయక్ అన్నారు. స్థానిక పురుషోత్త మ పట్టణంలోని వైఎస్సార్ క్రాంతి పథం కార్యాలయంలో శుక్రవారం జరిగిన మండల స్థాయి విఒఎల ప్రత్యేక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలు నాయక్ మాట్లాడుతూ లోన్లు తీసుకునే ప్రతి గ్రూపు వారు ఆయా లోన్లను సక్రమంగా సద్వినియోగం చేసుకునేలా చూడాలని,ఎక్కడా అవినీతికి తావు లేకుండా చూడాలని, పొరపాట్లు జరిగితే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. సమావేశంలో డిపిఎం కె.హనుమంతనాయక్, ఎపిఎం భరత్‌కుమార్ పాల్గొన్నారు.



ప్రత్యేక సమావేశంలో మాట్లాడుతున్న బి. బాలునాయక్

పనుల వివరాల నమోదు అస్తవ్యస్తం

ప్రజాశక్తి-ఈపూరు

మండలంలోని ముప్పాళ్ళ, అంగలూరు ఈపూరు, ఇనిమెల్ల గ్రామాలలో సామాజిక తనిఖీ బృందం ఉపాధి హామీ గ్రామ సభలను శుక్రవారం నిర్వ హించారు. గ్రామ సభలలో సామాజిక తనిఖీ డిఆర్పీలు ఆయా గ్రామ పంచాయతీలలో జరిగిన పనులను ఖర్చు చేసిన నిధులను చదివి వినిపించారు. చేసిన పనుల వివరాలను రికార్డులలో సక్రమంగా నమోదు చేయలేదన్నారు. అలాగే ముప్పాళ్ళ గ్రామపంచాయతీలో గ్రామ సచివాలయ నిర్మాణానికి అంచనా వ్యయం రూ. 40 లక్షలు కాగా అదనంగా పంచాయతి ఖాతాకు 27వేలు అదనంగా జమ చేసినట్లు గుర్తించామన్నారు. కార్యక్రమంలో ఎస్ఆర్పి వెంకటేశ్వర్లు, ఎపిఒ లక్ష్మణ్ పాల్గొన్నారు.



గ్రామ సభలో జరిగిన పనులను వెల్లడిస్తున్న డిఆర్పి

ఆరోగ్యసూత్రాలపై అవగాహన

ప్రజాశక్తి-అమరావతి

మండల కేంద్రమైన కర్లపూడి గ్రామం అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు వారి తల్లులకు ఆరోగ్య సూత్రాలపై ప్రజా ఆరోగ్య చైతన్య కార్యక్రమాన్ని మహిళ పోలీస్ బి.అరుణ శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా అరుణ మాట్లాడుతూ పిల్లలలో నులి పురుగుల నివారణకు తీసకోవాల్సిన జాగ్రత్తలను ఆమె తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలు బి. ఝాన్సి, ఏ. శైలజ పరిసరాలు పరిశుభ్రత గురించి పిల్లల తల్లులకు తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ సహాయకులు ఏ. సునీత, పి. పావని, పిల్లల తల్లులు పాల్గొన్నారు.



కర్లపూడిలో నిర్వహిస్తున్న ప్రజా ఆరోగ్య చైతన్య కార్యక్రమం

జ్వరాలపై ఇంటింటి సర్వే

ప్రజాశక్తి-పెదకూరపాడు

ఇంటి పరిసరాలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని మలేరియా ఆఫీసర్ బేగ్, హెల్త్ సూపర్వైజర్ శ్రీనివాసరావు కోరారు. శుక్రవారం పెదకూరపాడు లో జ్వరాలపై ఇంటింటి సర్వే నిర్వహించారు. ఎక్కడ జ్వరాలు నమోదు కాలేదని తెలిపారు. ఇంటి పరిసరాల్లో నీరు నిలువ లేకుండా చూడాలన్నారు. కొబ్బరి బోండాలు ఇళ్లకు దూరంగా ఉంచుకోవాలన్నారు. ఈ సర్వేలో ఆశా కార్యకర్తలు ఏఎన్ఎంలు పాల్గొన్నారు.



కోలా వీరాంజనేయులుపై కేసు నమోదు చేయండి

- పోలీసులు పక్షపాతం వీడాలి
- బ్రహ్మం కుటుంబానికి రక్షణ కల్పించాలి
- పోలీస్ స్టేషన్ వద్ద జనసేన ఆందోళన

ప్రజాశక్తి - వినుకొండ



జనసేన కార్యకర్తపై దాడి చేసిన అధికార పార్టీ నాయకుడు కోలా వీరాంజనేయులుపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ జనసేన నాయకులు శుక్రవారం పట్టణ పోలీస్ స్టేషన్ వద్ద బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయవాది, జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి కన్నా రజిని మాట్లాడుతూ వినుకొండ మండలం కొప్పుకొండ గ్రామానికి చెందిన అధికార పార్టీ నాయకుడు కోల వీరాంజనేయులు,అదే గ్రామానికి చెందిన జనసేన క్రియాశీలక కార్యకర్త గుద్దేటి బ్రహ్మం, ఆమె తల్లి శేషమ్మలను చంపేస్తానని బెదిరించి ఇంటికి వెళ్లి దౌర్జన్యం చేసి దాడి చేశారని అన్నారు. గ్రామంలో వీరాంజనేయులు అక్రమంగా మట్టిని తరలిస్తుండగా జనసేన కార్యకర్త గుద్దేటి బ్రహ్మం వారి వద్దకు వెళ్లి ఫోటోలు తీశారనే కారణంతో వీరాంజనేయులు బెదిరింపులతో దాడికి పాల్పడ్డారని అన్నారు. బ్రహ్మం పై ఆగస్టు 8 సాయంత్రం దాడి జరగగా 9వ తేదీన వినుకొండ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. పది రోజులు గడుస్తున్న వినుకొండ పోలీసులు కేసు నమోదు చేయలేదని అన్నారు. వీరాంజనేయులుకు అధికార పార్టీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మానాయుడు అండ ఉండటం వల్లే పోలీసులు కేసు నమోదు చేయలేదని ఆరోపించారు. బ్రహ్మం కుటుంబం పై ఎటువంటి అఘా యిత్యాలు జరిగిన పోలీసులే బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. వీరాంజనేయులపై హత్యాయత్నం కేసు నమోదు చేసే వరకూ కదిలేది లేదని రజిని స్పష్టం చేశారు. జనసేన జిల్లా నాయకులు నిశంకర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ వినుకొండ పోలీసులు పక్షపాత ధోరణి తో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.

ప్రకృతి వ్యవసాయ పొలాలను సందర్శించిన డిపిఎం

ప్రజాశక్తి - యడ్లపాడు

మండలంలోని ఉన్నవలో ప్రకృతి వ్యవసాయ విధానంలో వేసిన పత్తి పొలాలను డిపిఎం కె.అమలకుమారి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ విధానంలో రాజీ లేని సూత్రాలు తప్పకుండా ఆచరించాలని అన్నారు. ప్రత్తి పంటలో అంతర పంటగా ఆరు వరులకు ఒక వరుస కంది వేసుకోవాలని చెప్పారు. మొదటి కలుపు తీసిన తర్వాత అనగా 25 రోజుల తర్వాత ఆకుకూరలు, దుంప జాతి పంటలు ఉల్లి, క్యారెట్,బీట్రూట్ మొదలైనవి వేసుకోవచ్చుని, నాటిన 45 రోజులకు సొర,బీర వంటి తీగ జాతి కూరగాయల విత్తనాలను సాళ్లలో నాటుకోవాలని సూచించారు.ఈ విధంగా ప్రకృతి వ్యవసాయ విధానంలో పలు పంటలను అంతర పంటలుగా వేసుకొని తక్కువ ఖర్చుతో నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చని చెప్పారు. కార్యక్రమంలో అడిష నల్ డిపిఎం ప్రేమరాజు, ఉన్నవ ప్రకృతి వ్యవసాయ యూనిట్ ఇంచార్జ్ పర మాత్మల కోటేశ్వరమ్మ పాల్గొన్నారు



పత్తి పొలాలను డిపిఎం కె.అమలకుమారి



తహశీల్దారు లేక ప్రజల ఇబ్బందులు!

ప్రజాశక్తి - దాచేపల్లి

దాచేపల్లి మండలం దాచేపల్లి తహశీల్దారు సెలవు పెట్టి రెండు వారాలు గడుస్తోంది. దీంతో, పనుల నిమిత్తం వచ్చే ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఆగస్టు మొదటి వారంలో ఒక వివాదంతో జరగడంతో తహశీల్దారు సెలవు పై వెళ్లారు. సంబంధిత అధికారులు స్పందించి తహశీల్దారుని నియమించాలని ప్రజలు కోరుతున్నారు

ప్రత్తిపాటి ఫౌండేషన్ అన్న క్యాంటీన్లు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పట్టణములో ప్రత్తిపాటి ఫౌం డేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెండు అన్న క్యాంటీన్ల సేవలు నిర్విరామంగా కొనసాగుతున్నాయని జువ్వాది బుచ్చిబాబు, తిరుమలశెట్టి శ్రీనివాసరావులు అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం వారు గడియార స్తంభం సెంటర్ వద్ద గల అన్న క్యాంటీన్ వద్ద మధ్యాహ్నం భోజనాలు పెట్టె ముందు అన్నారు. మరొకటి ఎన్ఆర్టీ సెంటర్ వద్ద ఏర్పాటు చేశామన్నారు. ఈ రెండు అన్న క్యాంటీన్ల ద్వారా నిత్యం ఎంతోమంది నిరుపేదలు, యాచకు లు, కార్మికులు ఆకలి తీర్చుకుంటు న్నా రన్నారు. శుక్రవారం రెండు అన్న క్యాంటీన్ల ద్వారా 960 మందికి భోజ న సదుపాయం కల్పించామన్నారు. ప్రత్తిపాటి ఫౌండేషన్ అన్న క్యాంటీన్ల వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు సేవలు అందిస్తున్నార న్నారు. ఈ కార్యక్రమంలో రెండు అన్న క్యాంటీన్ల వద్ద ఉదయ్ శంకర్ సింగ్, సేవలు అందించారన్నారు.



ప్రజాశక్తి 7
గుంటూరు జిల్లా
శనివారం 19 ఆగస్టు 2023

పశువైద్యుడిని నియమించండి

- చిర్రావూరు పశువైద్యశాలను సందర్శించిన రైతు సంఘం నాయకులు
- తమ సమస్యలు చెప్పిన పాడిరైతులు



పశువైద్యశాలను సందర్శించిన రైతు సంఘం నాయకులు జొన్న శివశంకరరావు తదితరులు

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్ : ఎంటిఎంసి పరిధిలోని చిర్రావూరు పశు వైద్య శాలలో పశు వైద్యుని నియమించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం రైతు సంఘం నాయ కులతో కలిసి పశు వైద్యశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పలువురు పాడి రైతులు అనేక సమస్యలను రైతు సంఘం నాయకులు దృష్టికి తీసుకువచ్చారు. ఈ సంద ర్భంగా శివశంకరరావు మాట్లాడుతూ మండలంలో అత్యధి కంగా పాడి పశువులు కలిగి ఉన్న గ్రామ చిర్రావూరు అని, పాడి సంపద అధికంగా ఉన్న ఈ గ్రామంలో పాడినే జీవనా ధారం చేసుకొని అనేకమంది రైతులు జీవిస్తున్నారని చెప్పారు. పశువులకు వ్యాధులు వస్తే, ప్రైవేట్ డాక్టర్ పై ఆధారపడి వైద్యం చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని అన్నారు. ఇటీవల కాలంలో పాడి పశువులకు కొత్త వ్యాధులు సంభవించి, కాళ్లు పట్టుకుపోవడం, మేత సరిగా తినకపో వడం వలన పాడి రైతాంగం ఆందోళన చెందుతోందని చెప్పారు. పద్నాలుగేళ్ల క్రితం గ్రామంలో పశువైద్యశాల నిర్మించినప్పటికీ అక్కడ వైద్యుడిని నియమించకపోవడం ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని దుయ్య బట్టారు. తక్షణమే చిర్రావూరు లో పశు వైద్యుడిని నియ మించాలని, పశు సంపదను కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు దొంతి రెడ్డి వెంకటరెడ్డి, రైతు నాయకులు బొప్పన గోపాలరావు, మక్కపాటి రామారావు, మేడూరి పాములు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం తాడే పల్లి మండల అధ్యక్షులు పి.శివ నాగేశ్వరరావు, కౌలు రైతు సంఘం నాయకులు పి.సుబ్బారావు, డి వేణు,డి. శ్రీకాంత్, వి.బాజీ పాల్గొన్నారు.

కంచర్ల కాశయ్యకు పరామర్శ : ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఎయిమ్స్ హాస్పిటల్‌లో ఆపరేషన్ చేయించుకొని డిశ్చార్జ్ అయిన సిపిఐ మంగళగిరి నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్యను శుక్రవారం ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.వి.వి.ప్రసాద్, ఎంటీఎంసీ పరిధిలోని కొలనుకొండలో ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సంద ర్భంగా కాశయ్య ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ధైర్యం చెప్పారు.కాశయ్యను పరా మర్శించిన వారిలో సిపిఐ తాడేపల్లి ప్రాంత సహాయ కార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్య,సిపిఎం నాయకులు పల్లె కృష్ణ,భక్తుల శాంసన్,ఉన్నారు.

25న తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రం ప్రారంభోత్సవం



సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు నాయకులు కాకుమాను నాగేశ్వరరావు

ప్రజాశక్తి,-పెదనందిపాడు

ఈ నెల 25న పెదనందిపాడు లో జరిగే నారాయణ విజ్ఞాన కేంద్రం ప్రారంభోత్సవ కార్య క్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు పిలుపు నిచ్చారు. శుక్రవారం తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో మధ్యాహ్న భోజన కార్మికుల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల సమస్యల పరిష్కార పోరాటాలకు కేంద్ర బిందువుగా ఈ విజ్ఞాన కేంద్రం ఉంటుందని అన్నారు. 25 న జరగనున్న ప్రారంభోత్సవ కార్యక్రమంలో మండలంలోని మధ్యాహ్న భోజన కార్మికులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు మండల ఉపాధ్యక్షులు దొప్పలపూడి రమేష్ బాబు, పి భువనేశ్వరి, విజయలక్ష్మి, మర్రి లక్ష్మి, ఎం షమీ తదితరులు పాల్గొన్నారు.

యానిమేటర్ల సమస్యలు తక్షణమే పరిష్కరించండి

ప్రజాశక్తి - తాడికొండ

యానిమేటర్ల సమస్యలను తక్షణమే పరి ష్కరించాలని యానిమేటర్ల ఉద్యోగుల సంఘం సిఐటియు జిల్లా గౌరవాధ్యక్షులు దండా లక్ష్మీనారా యణ ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం తాడికొండలో యానిమేటర్ల మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ యానిమేటర్లకు రూ. 10,000 వేతనం ఇవ్వాలని, యానిమేటర్లకు పెట్టిన మూడేళ్ల కాలపరిమితి, 45 సంవత్సరాల వయోపరిమితి తక్షణమే రద్దు చేయాలని కోరారు. స్వయం సహా యక గ్రూపులలో జరిగిన అవకతవకలకు యాని మేటర్లను బాధ్యులుగా చేయడం సరికాదని అన్నారు. రాజకీయ వేధింపులు ఆపాలని ఈ నెల 28 నుండి 31 వరకు జరిగే జీపు జాత కార్య



తాడికొండలో యానిమేటర్ల సమావేశంలో దండా లక్ష్మీనారాయణ

క్రమాన్ని జయప్రదం చేయాలని యాని మేటర్లకు విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో యాని మేటర్ల నూతన కమిటీని ఎన్నుకున్నారు.నూతన అధ్యక్ష కార్య దర్శులుగా పి.శివలక్ష్మి, డి.విజయలక్ష్మి, సహాయ కార్యదర్శిగా డి.అనూష, కోశాధికారిగా మేరీ కుమారి, ఉపా ధ్యక్షులుగా జి నిర్మల, దాసరి అనూష, సంఘం గౌరవ అధ్యక్షులుగా గాంధీ రామ్మోహన రావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు..

ఇస్త్రీ బండ్లు పంపిణీ



ప్రజాశక్తి-మంగళగిరి

మంగళగిరి పట్నానికి చెం దిన ఎన్ రాఘవ, పి సైదులు, ఎస్ భవాని అనే ముగ్గురుకు ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి సహకారంతో శు క్రవారం ఆర్కే కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మునగాల మల్లేశ్వరరావు, ఎండి ఫిరోజ్, సంకే సునీత, ఆర్ పెద్దబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

సుభాష్ చంద్రబోస్‌కు నివాళి



ప్రజాశక్తి-దుగ్గిరాల: స్వాతంత్ర సమరయోధుడు సుభాష్ చంద్ర బోస్ వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక రైలు పేటలో ఉన్న ఆయన విగ్రహానికి శు క్రవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన స్వచ్ఛంద సేవా సంస్థ దోస్త్ అధ్యక్షులు ఎం. గాంధీ, జి.వెంకట రావు, జి.శ్రీనివాస్, కాకా బాబు, సయ్యద్ కరీముల్లా, ఎన్.రవి తదితరులు పాల్గొన్నారు.



ఫైర్ స్టేషన్ పనితీరు తెలుసుకుంటున్న విద్యార్థులు

నెహ్రూనికేతన్ విద్యార్థుల క్షేత్ర పర్యటన

ప్రజాశక్తి-తెనాలి

స్థానిక బోస్ రోడ్ లోని నెహ్రూ నికేతన్ ఇంగ్లీష్ మీడి యం స్కూల్ విద్యార్థులు శుక్రవారం క్షేత్ర పర్యటన చేశారు. పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ మురళి కాంత్ దాసరి పర్య వేక్షణలో పట్టణ ఒన్ టౌన్ పోలీస్ స్టేషన్ ను విద్యార్థులు సందర్శించారు. ఎస్సై ఉమామహేశ్వరరావు ఈ సం దర్భంగా విద్యార్థులకు పోలీస్ స్టేషన్ పనితీరును వివరిం చారు. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు పోలీసులకు సమా చారం ఇచ్చే విధానాన్ని, పోలీస్ స్టేషన్లో ఫిర్యాదును స్వీక రించడం, వైర్లెస్ వినియోగం, స్టేషన్‌లో సెల్ విని యోగంపె అవగాహన కల్పించారు. అలాగే, కొత్తపేటలోని ఫైర్ స్టేషన్ ను కూడా విద్యార్థులు సంద ర్శిం చారు. అగ్ని ప్రమాదాలు సంభవించే విధానం, వాటి నియంత్రణ, వాటికి ఉపయోగించే పరికరాలపై ఫైర్ విద్యార్థులకు అవ గాహన కల్పించారు. అనంతరం విద్యా ర్థులు చిన రావూరు లోని సత్యనారాయణ లేక్ పార్క్ ను సందర్శించారు.

మట్టి నమూనా విశ్లేషణపై అవగాహన

ప్రజాశక్తి-తెనాలి

వ్యవసాయశాఖ, వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ(ఆత్మ) సంయుక్త ఆధ్వర్యంలో మట్టి నమూనాల సేక రణపై స్థానిక కేంద్రీయ విద్యాలయం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. కెవి ఎస్‌లో నిర్వహించిన అవగాహన సదస్సులో ఢిల్లీకి చెందిన హార్వెస్టో ల్యాబ్ ట్రైనర్ గౌరవ్ మాట్లాడుతూ మట్టి



మాట్లాడుతున్న ఢిల్లీ హార్వెస్టో ల్యాబ్ ట్రైనర్ గౌరవ్

నమూనాల విశ్లేషణకు కేంద్రీయ విద్యాలయం విద్యార్థులను భాగస్వాములను చేయటం యొక్క ఆవశ్యకతను వివ రించారు. మట్టి నమూనాల సేకరణ, వాటి విశ్లేషణకు సంబంధించి 12 రకాల మూలకాలను ప్రయోగాత్మకంగా వివరించారు. విద్యార్థులు కూడా మట్టి నమూనాల విశ్లే షణపై ఆసక్తిని కనబరిచారు. కార్యక్రమంలో ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ పి.రామాంజనేయులు, ఉప వ్యవసాయ సంచాల కులు రత్నమంజుల, కెవిఎస్ ప్రిన్సిపల్ శ్రీకాంత్, ఉపాధ్యాయులు ఆర్ రామిరెడ్డి, డాక్టర్ కెవి రాజేంద్రప్రసాద్, ఏవో ఝాన్సీవాణిరెడ్డి, మండల వ్యవసాయాధికారి జి.ప్రేమ్ సాగర్, డిఆర్‌సి ఏవో రాజవంశి, ఇంటిగ్రేటెడ్ ల్యాబ్ ఏఈవో సౌజన్య, రమేష్‌బాబు, నీలవేణి పాల్గొన్నారు

కెఎస్‌ఎం హైస్కూల్‌లో ఎన్‌సిసి ట్రూప్ ప్రారంభం

ప్రజాశక్తి-తెనాలి

స్థానిక చెంచుపేటలోని కోగంటి శివయ్య మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఎన్‌సిసి ట్రూప్ ప్రారంభించినట్లు ప్రధానోపాధ్యాయులు కె.రాజారెడ్డి శుక్రవారం తెలిపారు. ట్రూప్ ప్రారంభోత్సవంలో సబేదార్ మేజర్ మనోజ్, ట్రెయినింగ్ జేసివో అవతార్ సింగ్, పిఐ స్టాఫ్ శివానంద్, వార్డు కౌన్సిలర్ గొడిరెడ్డి మానసారెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా మానసారెడ్డి మాట్లాడుతూ నవభారత నిర్మాణంలో ఎన్‌సిసి క్యాడెట్ల పాత్ర కీలకమన్నారు. తన వార్డులో ఉన్న ఉన్నత పాఠశాల్లో ఎన్‌సిసి యూనిట్



విద్యార్థులతో ఉపాధ్యాయులు, ఎన్‌సిసి అధికారులు

ప్రారంభించటం సంతోషమన్నారు. ఎన్‌సిసి వింగ్ కోసం కృషిచేసిన ప్రధానోపాధ్యాయులు రాజారెడ్డిని ఆమె అభినందించారు. కార్యక్రమంలో ఎన్‌సిసి ఆఫీసర్ కె.స్వామి, ఎన్‌సిసి కేర్ టేకర్ వెంకటభాస్కరరావు పాల్గొన్నారు.

రేపు రౌండ్ టేబుల్ సమావేశం

ప్రజాశక్తి-మంగళగిరి

ఈ నెల 20వ తేదీన విజయవాడ ఎం.బి విజ్ఞాన కేంద్రంలో ఉదయం 10 గంటలకు ప్రజా ఆరోగ్య వేదిక ఆధ్వర్యంలో ఆరోగ్య హక్కు చట్టం అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం జరుగుతుందని ప్రజా ఆరోగ్య వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డాక్టర్ కె వి ఎస్ సాయి ప్రసాద్ శు క్రవారం మంగళగిరిలో ఒక ప్రకటనలో తెలిపారు. రౌండ్ టేబుల్ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ మాజీ హెల్త్ సెక్రటరీ డాక్టర్ పివి రమేష్ పాల్గొని ప్రసంగిస్తారని అన్నారు.

మొక్కలు నాటిన అదనపు కమిషనర్ దంపతులు



ప్రజాశక్తి-తెనాలి

పెదకాకాని దుర్గామల్లేశ్వర స్వామి ఆలయాన్ని దేవా దాయ శాఖ రాష్ట్ర అదనపు కమిషనర్ కె.చంద్ర కుమార్ దంపతులు శుక్ర వారం దర్శించు కున్నారు. వారిని ఆలయ సహాయక కమిషనర్ ఎన్.శ్రీనివాసరెడ్డి, గుంటూరు జోన్ ఉపకమిషనర్ ఈమని చంద్రశేఖరరెడ్డి, అర్చకుల వేద మంత్రాల నడుమ ఆలయ మర్యాదలతో స్వాగతించారు. శ్రావణమాసం తొలి శుక్రవారం సందర్భంగా పసుపు కొమ్ముల అలంకరణలో ఉన్న భ్రమరాంబ అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఎస్‌బిఐ వారి సహకారంతో అందించిన మారేడు, మామిడి, జామ, బాదం మొక్కలు నాటారు.



ఖజానా కార్యాలయ ఉపసంచాలకులకు సత్కారం

ప్రజాశక్తి-మంగళగిరి

గుంటూరు జిల్లా ఖజానా కార్యాలయ ఉప సంచాల కులు బి.రాజగోపాల రావు వార్షిక తనిఖీల్లో భాగంగా మం గళగిరి ఖజానా కార్యాలయానికి శుక్రవారం విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన్ని ఏపీఎన్జీవో సంఘం నేతలు కలిశారు. ఎంటీఎంసీ పరిధిలోని ఉద్యోగులకు16 శాం హెచ్ఆర్ఏ ఫైల్ త్వరగా పంపటం,ఇతర అంశాలపై ఆయనతో మాట్లా డారు. జిల్లా ఖజానా అధికారి ఉద్యోగుల, పెన్షర్ ల సమ స్యల పరిష్కారంపై సిబ్బందికి తగు సలహాలు సూచనలు చేశారు. అనంతరం రాజగోపాల్ ను ఏపీఎన్జీవో సభ్యులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మంగళగిరి ఖజానా అధికారి ఎ.శ్యాంబాబు, పి. శేష సాయి, ఏపీఎన్జీవో యూనిట్ ప్రెసిడెంట్ కె.శ్రీరాములు, కార్యవర్గ సభ్యులు ఇతర ఉద్యోగ సంఘాల నాయకులు, విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.



మార్టిన్‌లను ఎస్సీలుగా గుర్తించాలి

ప్రజాశక్తి-దుగ్గిరాల

మార్టిన్‌లను ఎస్సీలుగా గుర్తించి కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలని మార్టిన్ కులస్తులు కోరారు.స్థానిక ఎంఆర్ఓ కార్యాలయం వద్ద శుక్రవారం తుమ్మపూడికి చెం దిన స్థానిక తహాశీల్దార్ కె.మల్లేశ్వరికి అర్జీ యిచ్చారు. 2020లో ఇచ్చిన సర్టిఫికెట్లు ప్రస్తుతం మహిళలకు చేయూత పథకానికి ఇచ్చేందుకు చెల్లడం లేదని, అందు వలన తిరిగి కొత్తవి జారీ చేయాలని వారు కోరారు. అర్జి సమర్పించిన వారిలో ఎం.నాగమల్లేశ్వరరావు. జె. బాలరాజు వి.వెంకటేశ్వరరావు, బి.యోహాను, డి.బాపనమ్మ, ఎం . మార్తమ్మ,ఎం.వెంకాయమ్మ, బి.లలితాంబ, బి.రాజేశ్వరి, ఎం. పద్మ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

నిషేధిత భూముల జాబితాపై జేసీ సమీక్ష

ప్రజాశక్తి-గుంటూరు :జిల్లాలో ఇరవై ఏళ్ల క్రితం అనగా 2003 ముందు అసైన్‌మెంట్ చేసిన వ్యవసాయ భూములు, ఈనాం భూములు, అదే విధంగా పది సంవత్సరాల క్రితం అసైన్‌మెంట్ చేసిన ఇంటి నివేశన స్థలాలను నిషేధిత భూముల జాబితా నుండి తొలగించటంపై జిల్లా సంయుక్త కలెక్టర్ రాజకుమారి కలెక్టరేట్‌లో సమీక్షించారు. ఈ సమీక్షలో తెనాలి సబ్ కలెక్టర్, గుంటూరు ఆర్‌డిఒ, జిల్లాలోని తహశీల్దార్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ప్రధాన భూ పరిపాలన అధికారి ఈనెల 16న జారీ చేసిన సూచనలను ఖచ్చితంగా అనుసరిస్తూ, నిర్ణీత గడువులోగా క్రమం తప్పకుండా నివేదికలు అందచేస్తూ, సదరు నిషేధిత భూముల జాబితాలో తొలగించటానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

న్యాయ విద్యార్థులకు టీసీలు జారీ చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు


యాజమాన్యంతో చర్చిస్తున్న ఆర్‌డిఒ ప్రభాకర్‌రెడ్డి

స్థానిక ఆంధ్ర క్రైస్తవ న్యాయ కళాశాల యాజమాన్యం వారు విద్యా ర్థులకు టీసీలు జారీ చేయట్లే దని సోమవారం జిల్లా కలెక్టర్ వేణు గోపాల్‌రెడ్డికి ఫిర్యాదు చేసిన నేపథ్యం లో సమస్యను పరిష్కరించేం దుకు కలెక్టర్ గుంటూరు ఆర్‌డిఒ ప్రభాకర్ రెడ్డిని సమస్య పరిష్కారానికి ఆదేశించారు. ఆర్డీఒ ప్రభాకర్ రెడ్డి కాలేజి యాజమాన్యంతో టీసీలు జారీ చేయటంపై చర్చించారు. యాజమా న్యానికి న్యాయపరమైన సమస్యలు న్నప్పటికీ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా టీసీల జారీకి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆ మేరకు మేనేజ్మెంట్ వారు విద్యార్థుల టీసీల జారీకి అంగీకరించడంతో సమస్య పరిష్కరించడం జరిగిందని గుంటూరు రెవెన్యూ డివిజనల్ అధికారి ప్రభాకర్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు.

ఈకేవైసీ పక్కాగా నమోదు చేయాలి

కొనుగోలు కమిటీ సమావేశంలో జెసి రాజకుమారి

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో 2023-24 ఖరీఫ్ కాలానికి సంబంధించి జిల్లా కొనుగోలు కమిటీ (డి.పి.సి) సమావేశం శుక్రవారం కలెక్టరేట్‌లో జెసి రాజకుమారి, జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా ఆధ్వర్యంలో నిర్వహించారు. త్వరలో ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్న సందర్భంగా ధాన్యం కొనుగోలులో ముందస్తు ఏర్పాట్లు, అనుసరించాల్సిన విధి విధానాలపై జెసీ సమీక్షించారు.జెసి మాట్లాడుతూ రైతుల నుండి ఇ-క్రాప్ ద్వారా పంట నమోదు చేయించి వందశాతం ఈకెవైసి చేయించాలన్నారు. ఇ-క్రాప్‌లో ధాన్యం రకము నమోదు చేసేటప్పుడు ఎటువంటి పొరపాట్లు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఉన్న రైస్ మిల్లులను తనిఖీ చేసి, మిల్లు సామర్థ్యం, ఇతర వివరాలు ఆన్లైన్ ద్వారా నమోదు చేయాలని జిల్లా సివిల్ సప్లయిస్ అధికారిని ఆదేశించారు. కస్టమ్ మిల్లింగ్ ప్రక్రియలో పాల్గొనదలచిన రైస్ మిల్లర్లు నిర్దిష్ట బ్యాంకు గ్యారంటీలు సమర్పించాలని, సార్టెక్స్, ఫోర్టిఫైడ్ బ్లెండింగ్ యంత్రాలను, సి.సి.కెమెరాలను, డ్రయర్ యంత్రాలను తప్పనిసరిగా రైస్ మిల్లుల వద్ద ఏర్పాటు చేసుకోవాలని నిర్దేశించారు. రైతులకు కావాల్సిన గోనె సంచులు ముందుగానే అందించాలని, మిల్లర్లను ఆదేశించారు. ధాన్యం రవాణా వాహనాలకు తప్పనిసరిగా జి.పి.ఎస్. ట్యాగింగ్ ఉండాలని తెలిపారు. దీనికి సంబంధించిన ఉత్తర్వులు వచ్చిన వెంటనే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సంబంధిత అధికారులకు ధాన్యం కొనుగోలుకు సంబంధించిన నిబంధనలు, సూచనలు చేయడం జరిగినది. సమావేశంలో వ్యవసాయ సలహా మండలి జిల్లా చైర్మన్ ఎన్.శివరామకృష్ణ, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ జి.లక్ష్మి, జిల్లా సరఫరాల అధికారి పి.కోమలిపద్మ జిల్లా వ్యవసాయాధికారి ఎన్.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పవర్ గ్రిడ్ ఆపరేషన్స్‌పై వివిఐటిలో సదస్సు



సదస్సు పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డీఈఈ కిరణ్, సిబ్బంది

ప్రజాశక్తి-తెనాలి :వాసిరెడ్డి వెంకటాద్రి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి కళాశాల నంబూరులో 'స్కాడా టూల్ అండ్ పవర్ గ్రిడ్ ఆపరేషన్స్' పై శుక్రవారం సదస్సు నిర్వహించారు. కళాశాల ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగం, ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ ఇండియా విద్యార్థి విభాగం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో ముఖ్య వక్తగా ఏపి ట్రాన్స్‌కో డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మందా కిరణ్ ముఖ్య వక్తగా పాల్గొన్నారు. తొలుత ఇనిస్టిట్యూట్ ఇఫ్ ఇంజనీర్స్ ఇండియా విధ్యార్థి విభాగం రూపొందించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన పవర్ గ్రిడ్ పని చేసే విధానం, దాని ద్వారా విద్యుత్ సరఫరా విదానాన్ని వివరించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ అందించే పద్ధతులను తెలియజెప్పారు. పవర్ గ్రిడ్ ఎదుర్కొనే సైబర్ ఎటాక్స్ బిగ్ డేటా ఎనలిటిక్స్, డేటా సైన్స్ వినియోగం ద్వారా నిర్మూలించవచ్చున్నారు. స్కాడా సాఫ్ట్‌వేర్ టూల్ ద్వారా డేటా సేకరించి, దానిని విశ్లేషించి పవర్ గ్రిడ్ స్థిరత్వాని అదుపుచేయవచ్చున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వై.మల్లిఖార్జునరెడ్డి, అకడమిక్ డీన్ డాక్టర్ కె.గిరిబాబు, డీన్ ఆఫ్ అడ్మిన్ డాక్టర్ ఎస్.కుమారస్వామి, ఎలక్రికట్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎవి నరేష్‌బాబు పాల్గొన్నారు.

కిట్స్‌లో మోటివేషనల్ వర్క్‌షాప్



ముఖ్య అతిథితో కాలేజి ప్రిన్సిపాల్, అధ్యాపకులు

ప్రజాశక్తి-గుంటూరు :వింజనం పాడులోని కిట్స్ ఇంజినీరింగ్ కాలేజిలో డేటా సైన్స్ విభాగం వారు మోటివేషన్ అనే అంశంపై వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిసో ర్స్‌పర్సన్‌గా ప్రొఫెసర్ ఎం.ఎల్.సాయి కుమార్ హాజరై మాట్లాడుతూ విద్యార్థులకు వారి ఆలోచనలను ఎమోషనల్ ఇంటెలిజెన్స్ ద్వారా తెలివిగా ఎలా పెంపొందించుకోవాలి అనే అంశాన్ని వివరించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కోయి సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి వర్క్‌షాప్‌ను సద్వినియోగం చేసుకొని జీవితంలో అభివృద్ధి సాధించాలన్నారు. కళాశాల కార్యదర్శి కోయి శేఖర్ మాట్లాడుతూ ఎమోషనల్ ఇంటెలిజెన్స్ అనేది విద్యార్థుల అభివృద్ధికి సహకరిస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.బాబు, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ కె.హరిబాబు, డైటా సైన్స్ విభాగాధిపతి డాక్టర్ బి.భానుప్రకాశ్ అధ్యాపకులు పాల్గొన్నారు.


గుంటూరు డిఇఒ ఆఫీసు ఏడీకి వినతి పత్రం ఇస్తున్న ఫ్యాప్టో నాయకులు


పల్నాడు జిల్లా విద్యాశాఖ అధికారి కె.శామ్యూల్ కు వినతిపత్రం ఇస్తున్న యుటిఎఫ్

సమస్యను పరిష్కరించకుంటే ఆందోళన

- మూడు నెల్లుగా జీతాలివ్వకుంటే ఎలా బతకాలి?
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయ సంఘాలు
- గుంటూరు, పల్నాడు జిల్లాల్లో డిఇఒలకు

ఫ్యాప్టో, యుటిఎఫ్ ఆధ్వర్యంలో వినతులు

ప్రజాశక్తి-గుంటూరు

పాఠశాలలు కుదుటపడుతున్న తరుణంలో సర్దుబాటు పేరుతో మళ్లీ గందరగోళం సృష్టించటం తగదని, ఈ చర్యను తక్షణమే ఆపాలని ఫ్యాప్టో జిల్లా చైర్మన్ యం.కళాధర్ కోరారు.ఈ సర్దుబాటు ప్రక్రియ ఆపకపోతే శనివారం సాయంత్రం డిఇఒ కార్యాలయం ఎదుట ధర్నా చేయనున్నట్లు చెప్పారు. ఈ మేరకు శుక్రవారం డిఇఒ కార్యాలయ ఏడీ నిర్మలకు ఫ్యాప్టో నాయకులు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఫ్యాప్టో చైర్మన్ మాట్లాడుతూ రెండు నెలలు గడిచినా బదిలీ అయిన ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించకపోవటం ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనం అన్నారు. గత సంవత్సరం 3,4,5 తరగతుల విలీనం వల్ల బోధనకు తీవ్ర విఘాతం కలిగిందన్నారు. అర్ధాంతరంగా సర్దుబాటు ప్రక్రియ చేపట్టం వల్ల పాఠశాలలు అస్థవ్యస్థం అయ్యే పరిస్థితి ఉందని, ఆందోళన వ్యక్తం చేశారు. జిఒ 117 కొనసాగితే రానున్న మూడు సంవత్సరాలలో ప్రభుత్వ విద్యారంగం మూతపడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కావున సర్దుబాటు ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని, బదిలీ అయిన ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించాలని, జిఒ 117ను రద్దు చేయాలని కోరారు. ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో నిరసనలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు డి.పెదబాబు, కె.బసవలింగారావు, వేళాంగిణిరాజు, బి.ఆదిలక్ష్మి, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

జిల్లాలో ఇటీవల జరిగిన ఉపాధ్యాయ బదిలీలలో భాగంగా మరియు పదోన్నతి పొందిన ఉపాధ్యాయులు రెండవ ఎంఇఒ లకు గత 3 నెలలుగా వేతనాలు అందడం లేదని దీంతో ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని దీనిపై ఉపాధ్యాయ సంఘాలు ఉద్యమ బాట పట్టకముందే ప్రభుత్వం స్పందించి వెంటనే జీతాలు చెల్లించాలని యుటిఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్షులు పి ప్రేమ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బదిలీ ఉపాధ్యాయుల పదోన్నతి పొందిన ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పల్నాడు జిల్లా కేంద్రంలో నరసరావుపేట విద్యాశాఖ కార్యాలయంలో శుక్రవారం జిల్లా విద్యాశాఖ అధికారి కె.శామ్యూల్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.విజయసారధి మాట్లాడుతూ ఉపాధ్యాయుల బదిలీలు జరిగి 3 నెలలు కూడా పూర్తికాకుండానే ఉపాధ్యాయులను పని సర్దుబాటు గందరగోళంగా ఉందని ఆ ఉపాధ్యాయులకు బదిలీ అయిన స్థానంలో మూడు నెలలైనా జీతాలు లేవని ఇటువంటి పరిస్థితి సర్దుబాటు ప్రక్రియ ఆపాలని డిఇఒని కోరామని తెలిపారు. కేవలం పల్నాడు జిల్లాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఖాళీగా ఉన్న స్కూల్ అసిస్టెంట్ ఖాళీలను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని కోరారు. పెండింగ్ మెడికల్ రియంబర్స్మెంట్ బిల్లులు పరిష్కరించాలని, సస్పెండ్ అయిన ఉపాధ్యాయులపై విచారణ పూర్తి చేసి వారికి పోస్టింగ్ ఇవ్వాలని కోరామన్నారు. మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఇద్దరు ఎంఈఓ లు నలుగురు సిఆర్పిలు ఎం ఐ ఎస్ లు తగిన సంఖ్యలో సిబ్బంది ఉన్నా ఇంకా కార్యాలయ పనులకు ఉపాధ్యాయులను వినియోగించడం సరికాదన్నారు. పాఠశాల సమయం అంతా ఉపాధ్యాయులను పాఠశాలలకు బోధనకు మాత్రమే పరిమితం చేయాలన్నారు. ఉపాధ్యాయులను బోధనకు మాత్రమే పరిమితం అయ్యేలా చూస్తానని డిఇఒ హామీ ఇచ్చారని యుటిఎఫ్ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు కె. శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు ఎం మోహన్ రావు ,జిల్లా కోశాధికారి జె.వాల్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు చేరుకోవాలి

- జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు : సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనలో జిల్లాను ప్రగతి పధంలో ముందుకు తీసుకువెళ్ళేలా ప్రణాళికలను రూపొందిం చుకోవాలని అధికారు లను జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి ఆదే శించారు.శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో సుస్థిరాభివద్ధి లక్ష్యాలపై చీఫ్ ప్లానింగ్, వైద్య ఆరోగ్యశాఖ, వైద్య విధానపరి షత్, విద్యాశాఖ, స్త్రీ శిశుసంక్షేమ శాఖల అధికారులతో సమీక్షించారు. జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ మొదలై 10నెలలు అయిందని ఇంకా ట్రైల్‌రన్ జరుగుతుం దన్నారు. వైద్యులతో తరుచుగా మాట్లాడుతూ ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌పై గ్రామాలలో ప్రజల్లో వున్న అభిప్రాయాలు సేకరించాలన్నారు. డాక్టర్లు గ్రామాలకు వెళ్ళేటప్పుడు మందులు తగినంతగా ఉన్నాయో లేదో చూసుకోవాలని, షుగర్, బి.పి, హెపటైటిస్ మందులు అందుబాటులో ఉంచుకోవాలని, డాక్టర్ పరీక్ష చేసిన వారి వివరాలను డేటా ఎంట్రీ చేయించాలన్నారు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ నోడల్ అధికారిని అడిషనల్ డిఎంహెచ్‌ఓను కలెక్టర్ ఆదేశిం చారు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ డాక్టర్లు తమ గ్రామ సందర్శనలలో గర్భిణీ స్త్రీలలో రక్త హీనత నివారించే విధంగా గర్భిణీ స్త్రీల ఆరోగ్యంపై దృష్టి పెట్టాలన్నారు. వైద్య విధాన పరిషత్‌లో ప్రతి నెల లక్ష్యాలు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని గతంతో పోలిస్తే పిహెచ్‌సిలలో ప్రసవాలు తగ్గాయని, స్థానికంగా వున్న ఎఎన్ఎమ్‌లు, ఆశా వర్కర్లు గర్భిణీ స్త్రీలను ప్రైవేట్ ఆసు పత్రులకు, జిల్లా ఆసుపత్రులకు రిఫర్ చేయకుండా స్థానిక ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రసవాలు చేయించేలా చూడాలన్నారు. కష్టతరమైన సమయంలో మాత్రమే జిల్లా ఆసుపత్రులకు రిఫర్ చేయాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను గుర్తించి వాటి భర్తీకి తగు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో 5 నుండి 10వ తరగతి వరకు చదివే బాలికలకు ఎంతమందికి రక్త పరీక్షలు నిర్వహించారని డిఈఓని అడిగి తెలుసుకున్నారు. రక్త హీనత గల బాలికలను గుర్తించి వారికి మంచి పౌష్టిక ఆహారాన్ని, ఐరన్ మాత్రలను అందించాలన్నారు. రక్త హీనత కలిగిన గర్భవతులు, బాలింతలు వయసుకు తగ్గ బరువు లేని పిల్లలను గుర్తించి వారికి అంగన్‌వాడీల ద్వారా పౌష్టిక ఆహారాన్ని అందించాలని ఐసిడిఎస్ అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో సిపివో శేషశ్రీ, డిఎంహెచ్‌ఓ డా.శ్రావణ్‌బాబు, అడిషనల్ డిఎంహెచ్‌ఓ ఎ.అన్నపూర్ణ, డిసిహెచ్‌ఎస్ డాక్టర్ హనుమంతరావు, ఐసిడిఎస్ పిడి మనోరంజని, డిఈఓ శైలజ పాల్గొన్నారు.



జిజిహెచ్‌లో ఆధునిక చర్మ చికిత్సలు

అందుబాటులో లెజరు పరికరాలు

ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి

గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి లో చర్మ సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన చర్మ వ్యాధుల ఒపిని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ముఖం పై మంగు మచ్చలు, నల్ల మచ్చలు, మొటిమలు, బొల్లి, చర్మం పై పొట్టు రాలి పోకుండా ఉండేందుకు (సూరసెస్) చికిత్సలు అందించడం జరుగుతుంది. అదే విధంగా అవాంఛనీయ రోమాలు తొలగించడం జరుగుతుంది. లేజర్ మిషన్‌ల ద్వారా చికిత్స చేస్తామన్నారు. ఆసుపత్రికి ప్రతి రోజు ఈ వ్యాధుల చికిత్స కోసం 200 నుంచి మూడు వందల మంది వస్తున్నారని సమస్య తీవ్రత బట్టి లెజర్ ద్వారా చికిత్స అందిస్తారని తెలిపారు. చికిత్సకు వచ్చే వారు ఆరోగ్య శ్రీ, ఆధార్ కార్డులను తీసుకుని రావాలని ఆయన చెప్పారు. ప్రస్తుతం చర్మ సమస్యలు పెరిగిపోతున్న దృష్ట్యా ఒ పి లో ఉచితంగా అనేక రకాల పరీక్షలు చేస్తారని తెలిపారు. ఆసుపత్రి లో ఐ పి యల్, యన్ డి వై ఏ జి, పల్స్ వంటి ఆధునిక లెజర్ మిషన్లు అందుబాటులో ఉన్నాయి. వీటి ద్వారా ఆధునిక చికిత్స అందిస్తారు. లెజర్ చికిత్సల కోసం ప్రైవేట్ ఆసుపత్రి లో లక్షలు ఖర్చు అవుతుందని, ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా వైద్యం అందజేస్తా మన్నారు. కార్యక్రమంలో చర్మ వ్యాధుల విభాగం హెచ్ ఒ డి డాక్టర్ మోహన్ రావు, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస ప్రసాద్, సివిల్ సర్జన్ ఆర్ యం ఒ డాక్టర్ సతీష్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట ఆశా సజని పాల్గొన్నారు.